# తెలుగు మాండలికాలు

## రంగారెడ్డి జిల్లా

90469

# తెలుగు మాండలికాలు

## రంగారెడ్డి జిల్లా


రచయిత్రి

**ఉషాపన్నాల**



తెలుగు అకాడమి

హైదరాబాదు

**1998**

Telugu Dialect Bulletin Series (Ranga Reddy District), telugu maanDalikaalu (rangaa reDDi jillaa), **Author : Usha Pannala;** First Published · 1998; pp viii + 74

©TELUGU AKADEMI
HYDERABAD

C 5990

First Published 1998
Copies : 1000

All rights whatso ever in this book are strictly reserved and no portion of it may be reproduced by any process for any purpose without the written permission of the copyright owners

A C No 90469

**PRICE : Rs. 10=00**

Printed in India
Composed at Telugu Akademi Hyderabad
Printed at Vijaya Graphics Hyderabad
Andhra Pradesh

# భూమిక

ఉన్నత స్థాయిలో విద్యాబోధన వాహికగానూ పాలనాభాషగాను తెలుగును సుసంపన్నం చేయడానికి, ఆధునికీకరించడానికి తగిన మార్గాలను, సాధనాలను సూచించే నిమిత్తం ఏర్పడిన గ్విన్ కమిటీ వారి నివేదికను, భారత ప్రభుత్వం రూపొందించిన పథకాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 1968 లో రాష్ట్ర భాషాసంస్థను స్థాపించి దానికి తెలుగు అకాడమీ అని పేరు పెట్టింది.

తెలుగు అకాడమీ స్థాపించడంలోని ప్రధాన ఉద్దేశ్యాలు ఇవి :

1. తెలుగు భాషా వ్యాప్తిని పెంపుజేయడానికి భాషను అభివృద్ధి పరచడానికి సుసంపన్నం, ఆధునికీకరణ చేయడానికి కృషిచేయడం

2 పాలన సౌలభ్యం కోసం తెలుగును అధికార భాషగా ప్రవేశ పెట్టడానికి ప్రభుత్వం చేసే కృషిలో సహకరించడం.

3. ఉన్నత విద్యలోని అన్ని స్థాయిల్లోను తెలుగును బోధన మాధ్యంగా ప్రవేశ పెట్టడానికి విశ్వవిద్యాలయాలు చేసే కృషిలో సహకరించడం.

తెలుగు అకాడమి ముఖ్య కార్యక్రమాలలో ఆధునిక ఆంధ్ర భాషకు వర్ణనాత్మక వ్యాకరణం రూపొందించడం ఒకటి ఈ కార్యక్రమం తొలిఘట్టంలో పర్యటన పరిశోధన, రెండోఘట్టంలో జిల్లాలవారీగా పరిశోధన పత్రికల (dialect bulletin) ప్రచురణ, తర్వాత మూడోఘట్టంలో ఒకే మాండలికానికి చెందిన ఈ జిల్లాల పరిశోధన పత్రికల ఆధారంగా ప్రాంతీయ మాండలిక వ్యాకరణాలను రూపొందించడం నాలుగో ఘట్టంలో మొత్తం ఆధునికాంధ్ర భాషకు సమగ్ర వర్ణనాత్మక వ్యాకరణం రచించడం

ఈ రంగారెడ్డి జిల్లా పరిశోధన పత్రిక ప్రకటన పైన వివరించిన రెండో ఘట్టానికి చెందిన ప్రచురణ మాండలిక పరిశోధన వల్ల ఈ కింది ప్రయోజనాలు సిద్ధిస్తాయి

1 తెలుగు మాండలికాలలోని ఏకత్వాన్ని నిరూపించడం

2 ఈ ఏకత్వాన్ని వర్ణనాత్మక వ్యాకరణంగా రూపొందించడం

3 తెలుగు వ్యావహారిక భాషకు అధిక ప్రాధాన్యత కలిగించడం

4 తెలుగు ఆధునిక ప్రామాణిక భాషా స్వరూపాన్ని ఆవిష్కరించగలగటం

5 పాఠ్య పుస్తకాల్లో ఆధునిక తెలుగు ప్రామాణిక భాషను వినియోగించుకోవడం మొదలైనవి

తెలుగు అకాడమి చేస్తున్న ఈ కృషి సహృదయుల, భాషా పరిశోధకుల ఆదరాభిమానాలను చూరగొంటుందని విశ్వసిస్తున్నాం రంగారెడ్డి జిల్లా భాషా సేకరణ శ్రీ కె రమేష్ కుమార్ 1987-88 లో చేశారు వారికి మా కృతజ్ఞతలు ఈ పరిశోధన పత్రికను సుందరంగా కంపోజ్ చేసిన తెలుగు అకాడమీ ఫోటో కంపోజింగ్ విభాగం వారికి ముద్రించిన విజయా గ్రాఫిక్స్ హైదరాబాదు వారికి మా ధన్యవాదాలు

# ప్రవేశిక

సామాజిక భాషా పరిశీలన అనే బృహత్ప్రథకం కింద తెలుగు అకాడమి పరిశోధన పత్రికలను జిల్లాలవారీగా 'తెలుగు మాండలికాలు' అనే శీర్షిక కింద ప్రచురిస్తోంది ఇప్పటి వరకు 12 ప్రచురణలు వెలువడ్డాయి ఈ 'రంగారెడ్డి జిల్లా తెలుగు మాండలికం' అన్నది 13వది విషయ పరిశీలన ప్రధానంగా టేపుల ద్వారా సేకరించిన విషయాల మీద ఆధారపడి ఉంటుంది విషయ సేకరణకు బులెటిన్ తయారీకి మధ్య కొంత కాలవ్యవధి ఏర్పడినందు వల్ల సేకరించిన సమాచారం కొంత నిరుపయోగం అయింది కనుక మిగిలిన సమాచారం ఆధారంగానే ఇది తయారు చేయడం జరిగింది

ఈ బులెటిన్‌లో పరిశీలించిన విషయాలను ఆరు అధ్యాయాల్లో చర్చించడం జరిగింది మొదటి అధ్యాయంలో మౌలికంగా మాండలిక భాషాస్వరూప అవగాహనకు వీలుగా జిల్లా గురించిన నైసర్గిక లక్షణాలను ఇవ్వడం జరిగింది విషయ సేకరణ విధానాన్ని రెండో అధ్యాయంలో వివరించడం జరిగింది మూడో అధ్యాయంలో స్థూలంగా రంగారెడ్డి జిల్లా వ్యవహారిక భాషాస్వరూపాన్ని వివరించడం జరిగింది ఇందులో భాగంగానే విద్యావంతుల నిరక్షరాస్యుల వ్యవహార భేదాలను, అన్య భాషా ప్రభావాలను, సాహిత్య ప్రయోగాలను సూచించడం జరిగింది నాలుగో అధ్యాయంలో ప్రాంతీయ భాషా లక్షణాలను, ఐదో అధ్యాయంలో వ్యవహారఖండికలను, ఆరో అధ్యాయంలో మాండలిక పద(బంధ) కోశాన్ని పొందుపరచడం జరిగింది పై పరిశీలన వల్ల రంగారెడ్డి జిల్లా సాధారణ భాషా స్వరూపం స్థూలంగా విశదమవుతుంది

# విషయసూచిక


భూమిక

ప్రవేశిక

జిల్లా రేఖాచిత్రపటం

1. రంగారెడ్డిజిల్లా సమాచారం 1

2 విషయసేకరణ 4

3. రంగారెడ్డిజిల్లా వ్యావహారిక భాష 7

4. ప్రాంతీయ లక్షణాలు 49


# అనుబంధం


1. వ్యవహార ఖండికలు 54

2 మాండలిక పద (బంధ) కోశం 65

3 సంప్రదింపు గ్రంథాలు

రంగారెడ్డిజిల్లా రేఖాచిత్రపటం



# 1. రంగారెడ్డి జిల్లా

రంగారెడ్డి జిల్లా 1978లో ఏర్పడింది ఈ జిల్లాకు శ్రీ కా ఎ రంగారెడ్డి పేరు పెట్టడం జరిగింది ఈయన శ్రీ బూర్గుల రామకృష్ణారావు, శ్రీ నీలం సంజీవ రెడ్డిగార్ల మంత్రిమండలిలో సభ్యులు ఈ జిల్లా విస్తీర్ణం 7493 చ కి మీ ఇది రాష్ట్ర విస్తీర్ణంలో 2 27 శాతం ఇక్కడ జనాభా రాష్ట్ర జనాభాలో 3 83 శాతం ఈ జిల్లా ఉత్తర అక్షాంశ రేఖలకు 16° 90 - 18° 10 మధ్యగాను, తూర్పు దీర్ఘాంశ రేఖలకు 77° 80 - 79° 30 గాను ఉంది జిల్లాకు సరిహద్దులుగా ఉత్తరాన మెదక్, దక్షిణాన మహబూబ్‌నగర్, తూర్పున నల్గొండ జిల్లాలు పడమట దిశన కర్ణాటక రాష్ట్రం ఉన్నాయి

ఈ జిల్లాలో మూసీనది, ఈ నదికి ఉపనది అయిన ఈసి నది ముఖ్యమైనవి కృష్ణానదికి ఉపనది అయిన ఈ మూసీనది అనంతగిరి కొండల్లో పుట్టి, తూర్పు దిశగా ప్రవహించి నల్గొండ జిల్లాలో ఓడపల్లె వద్ద కృష్ణానదిలో కలుస్తుంది

హైద్రాబాద్ జిల్లా కింద ఉన్న కొంత ప్రాంతాన్ని విడదీసి ఈ జిల్లాను ఏర్పరచడం జరిగింది ఈ జిల్లా హైదరాబాదు సరిహద్దు పొడవునా ఉన్నందువల్ల హైద్రాబాద్ ఎక్స్‌టెన్షన్‌గానే ఉంది

ఇక్కడ ఇబ్రహింపట్నంలో రంగాపూర్ గ్రామానికి దగ్గర్లో ఒక అబ్జర్వేటరీ ఉంది ఇది మన దేశంలో ఉన్న ఖగోళశాస్త్రానికి సంబంధించిన ముఖ్యమైన అబ్జర్వేటర్లలో ఒకటి కీసరగుట్టలో ఉన్న మల్లికార్జునస్వామి దేవాలయం ముఖ్యమైన పుణ్యక్షేత్రం వికారాబాద్ దగ్గర ఉన్న క్షయరోగి నివారణాలయం, అనంతస్వామి దేవాలయం ముఖ్యమైనవి

ఈ జిల్లాలో 913 మీ జాతీయ రహదారి ఉంది ఈ ప్రాంతంలో 1268 కి మీ రోడ్లు జిల్లా పరిషత్తు, 1675 కి మీ రోడ్లు పంచాయితి సమితులు నిర్వహిస్తున్నాయి ఈ జిల్లా గుండా ఐదు రైలు మార్గాలు ఉన్నాయి

అక్షరాస్యత విషయంలో ఈ జిల్లా తెలంగాణాలో రెండో స్థానాన్ని ఆక్రమించింది 1991 నాటికి అక్షరాస్యతా శాతం 49 07 ఇందులో పురుషులు 60.43, స్త్రీలు 36 96 శాతం ఉన్నారు ఈ జిల్లాలో 1032 ప్రాథమిక పాఠశాలలు, 262 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి జిల్లాలో అనేక జూనియర్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి ఇదికాక 1964లో రాజేంద్రనగర్‌లో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉంది ఈ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో 57 పరిశోధనాకేంద్రాలు పనిచేస్తున్నాయి

ఈ జిల్లా చరిత్రను చూసినట్లయితే ఇతర తెలంగాణా జిల్లాల్లోలాగానే ఈ జిల్లాను గూడా 14వ శతాబ్దం మధ్య భాగం వరకు వరసగా శాతవాహన, బాదామి చాళుక్య, రాష్ట్రకూట కళ్యాణి చాళుక్య, కాకతీయులు పరిపాలించారు కాకతీయుల పరిపాలనాకాలంలో ఉత్తర దేశం నుంచి వచ్చిన మహమ్మదీయుల పాలనకు అవకాశం ఏర్పడింది

1321లో మహమ్మద్-బిన్-తుగ్లక్ దండయాత్రతో దక్కన్ ప్రాంతం బహ్మనీ రాజుల పరిపాలనకు వచ్చింది సుల్తాన్ మహమ్మద్ కులీకుతుబ్‌షా 1589లో మూసీనదికి దక్షినతీరాన భాగ్యనగరాన్ని నిర్మించాడు కులీకుతుబ్‌షా భాగమతిల ప్రణయచిహ్నంగా నిర్మించిన ఈ నగరం తర్వాత కాలంలో హైదరాబాద్‌గా ప్రసిద్ధికెక్కింది అప్పటి నుంచి ఇక్కడ తెలుగు-ఉర్దూ సంస్కృతులు సహజీవనం చేశాయి 1687 ఢిల్లీ చక్రవర్తి అయిన ఔరంగజేబు దండయాత్రతో మొగలాయీ పరిపాలనలోకి వచ్చింది మొగలాయిల తరవాత కామరుద్దీన్-బిన్ ఫతేఖాన్ దక్షిణాపథానికి రాజప్రతినిధి అయ్యాడు ఇతను నిజాముల్ అనీ అసఫ్‌జాహి అని బిరుదులు పొందాడు తర్వాత 1724 స్వాతంత్రం ప్రకటించి, హైదరాబాదును రాజధానిగా చేశాడు దీనితో మొగలాయిల పాలన అంతమైంది

1748లో మొదటి అసఫ్‌జా చనిపోవడంతో హైదరాబాదు రాజ్యపాలనలో ఇంగ్లీష్‌వారు, ఫ్రెంచివారు జోక్యం చేసుకోటం ప్రారంభమైంది ఫ్రెంచివారి సాయంతో అసఫ్‌జా మనవడు రాజయ్యాడు కానీ ఇతను పాలనకు వచ్చిన కొద్దిరోజులకే మరణించటం వల్ల అసఫ్‌జాహి మూడో కొడుకు సలాబత్‌జంగ్ పాలనకు వచ్చాడు అనంతరం క్లైవ్ సాయంతో ఫ్రెంచివారి ఆధిక్యతను తొలగించి 1767 లో అసఫ్‌జా నాల్గవ కొడుకు నిజాం అలీఖాన్ రాజ్యాధికారానికి వచ్చాడు 1803లో రెండవ అసఫ్‌జా అయిన నిజాం అలీఖాన్ చనిపోయిన తరవాత అతని కొడుకు సికిందర్‌జా మూడవ అసఫ్‌జాగా రాజ్యాధికారానికి వచ్చాడు సికింద్రాబాదు ఇతని హయాంలోనే నిర్మించడం జరిగింది

1827 లో మూడవ నిజాం చనిపోయిన తరవాత అతని కొడుకు నసీరుద్దౌలా నాల్గవ నైజాంగా అధికారానికి వచ్చాడు ఇతవి కాలంలోనే సాలార్‌జంగ్ ప్రధానిగా ఉండి పరిపాలనా సంస్కరణలు ప్రవేశ పెట్టాడు

1947 లో భారతదేశం స్వాతంత్ర్యం పొందినా నిజాం తన రాజ్యాన్ని భారతదేశంలో విలీనం చేయటానికి తిరస్కరించాడు 1948లో పోలీస్ చర్య తరవాత నిజాం సంస్థానం దేశంలో అంతర్భాగం అయింది కానీ 1948 నుంచి 56 వరకు నిజామే హైదరాబాదు రాజప్రముఖుడుగా వ్యవహరించాడు 1956 నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ అవతరించటంతో నిజాం రాజరికం అంతమయింది

# 2. విషయసేకరణ

సామాజిక భాషా పరిశీలన అనే బృహత్ కార్యక్రమం కింద చేపట్టినది ఈ జిల్లాల వారీ తెలుగు భాషా పరిశోధన ప్రాంతీయ సామాజిక సామ్యాలను, వైవిధ్యాలను అధ్యయనం చేయడం ద్వారా భిన్నప్రాంతాల్లో ఉన్న తెలుగువారి భాషమీద ఆధునిక ప్రమాణభాషాప్రభావం ఎట్లా ఉందో పరిశీలించి, భాషా పరిణామాన్ని వివరించటం ఈ పరిశోధన కార్యక్రమం ముఖ్యోద్దేశం

మాండలిక పరిశోధనకు జిల్లాలు నిర్దిష్టమైన భాషాప్రాంతాలు కావు కానీ, పర్యటన్ల పరిశోధన సౌలభ్యం దృష్ట్యా జిల్లాలవారీగా భాషాధ్యయనం చేయటం సమంజసం అని భావించి ఆ విధంగానే చేయటం జరుగుతోంది

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవాళ్ళు తయారు చేయించిన వృత్తి పదకోశాల ఆధారంగా తెలుగులో స్థూలంగా నాలుగు మాండలికాలున్నాయని భద్రిరాజు కృష్ణమూర్తి నిర్ధారించారు అవి (1) కళింగమండలం (శ్రీకాకుళం విశాఖపట్నం జిల్లాలు) (2) రాయలసీమ (నెల్లూరు ఒంగోలు జిల్లాలతో కలిపి) (3) తెలంగాణా (4) మిగిలిన కోస్తా జిల్లాలు తెలంగాణా ప్రాంతంలో భాగం రంగారెడ్డి జిల్లా ఈ జిల్లా 1978లో ఏర్పాటయింది ఈ జిల్లాలో 11 తాలూకాలు ఉన్నాయి ఇక్కడ మాట్లాడే తెలుగు భాషను అధ్యయనం చేయడానికి 5 తాలూకాలను విషయసేకరణ కేంద్రాలుగా ఎంపిక చేసుకోవటం జరిగింది అవి వికారాబాద్, మేడ్చల్, ఇబ్రహీంపట్నం పరిగి తాండూరు పూర్వం హైదరాబాద్ జిల్లాలో ఉన్న కొంతప్రాంతాన్ని విడదీసి రంగారెడ్డి జిల్లాను ఏర్పరిచారు అకారణంగా హైదరాబాద్ సరిహద్దుగా ఉన్న రాజేంద్రనగర్ హయత్‌నగర్‌లను

---

[1] ఆంధ్రప్రదేశ్ దర్శిని 1998 - 976

విషయసేకరణ కేంద్రాలుగా పరిహరించటం జరిగింది అలాగే మెదక్ జిల్లాకి సరిహద్దుగా ఉన్న మర్‌పల్లి తాలూకా, మహబూబ్‌నగర్ జిల్లాకు సరిహద్దుగా ఉన్న మహేశ్వరం తాలూకా తరవాత సిటీ ఎక్స్‌టెన్షన్‌గా ఉన్న వల్లభనగర్, చేవెళ్ల తాలూకాలను కూడా పరిహరించటం జరిగింది

విషయసేకరణ విషయంలో ఒక్కొక్క కేంద్రంలో నలుగురు చొప్పున మొత్తం 20 మంది వ్యవహర్తల నుంచి విషయసేకరణ చేయడం జరిగింది విషయసేకరణ కోసం ఎన్నుకొన్న వ్యవహర్తలు భిన్నవర్గాలకు చెందినవారు ఉన్నారు ఉదాహరణకి (1) రచయిత/ టీచర్, లెక్చరర్, (2) డాక్టర్ / ఇంజనీర్ / లాయర్ / ఉద్యోగులు (3) కాలేజి/ స్కూల్ విద్యార్థులు (4) చదువురాని రైతులు, కూలిపనివాళ్ళు మొదలైనవారు వ్యవహర్తల ఎంపిక విషయంలో ఆయా ప్రాంతాల్లో ఉన్న భిన్న కులాలవారు ఉండేట్టు కూడా చూడటం జరిగింది

ఎంపిక చేసుకున్న వ్యవహర్తల నుంచి ముందుగానే సిద్ధం చేసి ఉన్న ప్రశ్నావళి ద్వారా భాషా వివరాలు సేకరించటం జరిగింది ఇవి క్రియాపదాలకు నామపదాలకు సంబంధించిన వ్యాకరణ అంశాలు అలాగే సంబంధబోధక పదాలు, సంఖ్యాపదాలు మొదలైన వాటి వివరాలు కూడా సేకరించటం జరిగింది ఈ ప్రశ్నావళుల ద్వారా విషయసేకరణ చేసిన తరవాత ప్రతి వ్యవహర్తని తమకు నచ్చిన విషయంమీద వారి సహజశైలిలో మాట్లాడమని దాన్ని టేప్‌రికార్డర్‌తో రికార్డు చేయటం జరిగింది ఈ విషయసేకరణ కార్యక్రమాన్ని శ్రీ రమేశ్‌కుమార్ నిర్వహించారు

## వ్యవహర్తల వివరాలు

| కేంద్రం | కులం | విద్య | వృత్తి | వయస్సు |
|---|---|---|---|---|
| 1 ఇబ్రహీమ్‌పట్నం | రెడ్డి | ఎల్ ఎల్ బి | న్యాయవాది | 41 సం |
| | బలిజ | బి ఎ బి ఇడి | ఉపాధ్యాయుడు | 45 సం |
| | పద్మశాలి | ఇంటర్ 2 వసం | విద్యార్థి | 17 సం |
| | వైశ్య | 9వ తరగతి | ఉప సర్పంచ్ | 47 సం |

| కేంద్రం | కులం | విద్య | వృత్తి | వయస్సు |
|---|---|---|---|---|
| 2 మేడ్చల్ | వైశ్య | ఎం ఏ బి ఇడి | ఉపాధ్యాయుడు | 47 సం |
| | ఎస్ సి | ఇంటర్ 2వ సం | విద్యార్థి | 17 సం |
| | పద్మశాలి | ఎస్ ఎస్ సి | ఫోటోగ్రాఫర్ | 30 సం |
| | కురమ(స్త్రీ) | చదువులేదు | గృహిణి | 60 సం |
| 3 పరిగి | పద్మశాలి | ఎం ఏ ఎం ఫిల్ | కళాశాలలో అధ్యాపకుడు | 36 సం |
| | ఎస్ సి | ఎం ఏ | రాజకీయ కార్యకర్త | 56 సం |
| | కాపు | ఇంటర్ 2వసం | విద్యార్థి | 18 సం |
| | తెలగ | చదువులేదు | వ్యవసాయం | 30 సం |
| 4 వికారాబాద్ | ఎస్ సి | ఎం ఎస్సి | కళాశాలలో అధ్యాపకుడు | 35 సం |
| | వైశ్య | బి ఏ | టైపిస్టు | 21 సం |
| | రెడ్డి | ఇంటర్ 2వ సం | విద్యార్థి | 19 సం |
| | ఎస్ సి | చదువులేదు | కూలి | 45 సం |
| 5 తాండూర్ | రెడ్డి | ఎం బి బి ఎస్ | వైద్యవృత్తి | 45 సం |
| | తెలగ | ఎం ఏ | టైపిస్టు | 32 సం |
| | ఎస్ సి | ఇంటర్ 2 సం | విద్యార్థి | 17 సం |
| | ఎస్ సి | చదువులేదు | కూలిపని | 52 సం |

# 3. రంగారెడ్డిజిల్లా వ్యావహారిక భాష

తెలుగు భాషాప్రాంతంలో స్థూలంగా నాలుగు భాషా మండలాలు ఉన్నాయని గుర్తించడం జరిగింది అవి తూర్పు (కళింగ మండలం), దక్షిణ (రాయలసీమ మండలం), మధ్య (మధ్యాంధ్ర మండలం), పశ్చిమోత్తర (తెలంగాణా మండలం) మండలాలు ఆంధ్రప్రదేశ్‌లో పశ్చిమోత్తరంగా ఉన్న ఈ రంగారెడ్డి జిల్లా తెలంగాణా మండలానికి చెందుతుంది ఆధునిక రచనల్లోనూ, ప్రచార సాధనాల్లోనూ చలామణి అవుతున్న భాషా వ్యవహారాన్ని ఆధునిక ప్రమాణభాషగా పరిగణించడం జరిగింది అందువల్ల ప్రధానంగా ఈ ప్రాంతంలో విద్యావంతుల భాష ఎంతవరకు ఈ ఆధునిక ప్రమాణ భాషకు దగ్గరగా ఉన్నదో పరిశీలించటమూ, మాండలిక విలక్షణతలను గుర్తించటమూ జరిగింది

## 3.1 వర్ణ విభాగం

### 3.1.0 అచ్చులు, హల్లులు

ఈ జిల్లాలో వర్ణాలు కింద పేర్కొన్న విధంగా ఉన్నాయి [2]

అచ్చులు

| | |
|---|---|
| ఇ ఈ | ఉ ఊ |
| ఎ ఏ | ఒ ఓ |

<u>ఏ</u>

అ ఆ

---

2 అచ్చులను తాలవ్యాచ్చులు కంఠ్యాచ్చులు మధ్యాచ్చుల వరసలోనూ హల్లులను ఓష్ఠ్య దంత్య తాలవ్య కంఠ్య ధ్వనుల వరుసలో ఇవ్వడం జరిగింది

## హల్లులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| ప | త | ట | చ | క | |
| బ | ద | డ | జ | గ | హ |
| ఫ | స | ష | | | |
| మ | న | ణ | | | |
| | ల | ళ | | | |
| | ర | | | | |
| | వ | | య | | |

**3.1.1** ఈ ప్రాంతంలో ష కారాన్ని మూర్ధన్య ధ్వనులతో తప్ప మిగతాచోట్ల ద్రవిడోష్మ ధ్వనిగా ఉచ్చరిస్తారు లిపిలో శకారంగా రాసే మాటలన్నీ కూడా వీళ్లిక్కడ ఈ ష కారంగానే (ద్రవిడోష్మధ్వని) ఉచ్చరించడం సర్వసాధారణం ఈ ద్రవిడోష్మ ధ్వని ఉచ్చారణ ఎంత ప్రబలంగా ఉందంటే తాలవ్యాచ్చుల ముందున్న చకార సకారాలను కూడా ఈ విధంగానే ఉచ్చరించిన సందర్భాలు చాలా వినిపిస్తాయి కనుక, ఈ ప్రాంతంలో శ కారం ష కారంతో కలిసిపోవడం వల్ల ఇక్కడి తెలుగు వర్ణమాలలో శకార వర్ణం లేదు ఈ విషయాలను కింద ఇచ్చిన ఉదాహరణలు స్పష్టం చేస్తాయి

| | | | | |
|---|---|---|---|---|
| శ > ష | (1) | షుద్ధి | < | శుద్ధి |
| | | షాక | < | శాక |
| | | షుక్రవారం | < | శుక్రవారం |
| | | షివాలయం | < | శివాలయం |
| చ > ష | (2) | షీర | < | చీర |
| | | షెరువు | < | చెరువు |
| | | కాషి | < | కాచి |
| స > ష | (3) | నేషినేడు | < | నేసినేడు |
| | | జేషి | < | చేసి |

ఈ వర్ణ మేళనం (phonemic merger) ఇక్కడ ఉన్న హిందూస్తాని భాషా ప్రభావం వల్ల ఏర్పడి ఉండవచ్చు

### 3.1.2 శృతులు

పదాది తాలవ్య కంఠ్యాచ్చుల ముందు య వ' లు శ్రుతులుగా చేరుతాయి

యెనక
యేషం
యీల్లు
యెండకాలం
యాదమ్మ
వొరిబువ్వ
వొడ్డెరోల్లు
వొడ్లు

### 3.1.3 మకారంలో మార్పు

ఇక్కడ కొన్ని ప్రాంతాల్లో కనిపించినట్టు పదమధ్య పదాంత మ కారం వకారంగా మారదు

భూములు
కుటుంబమ్

కానీ బాగా చదువుకున్న వాళ్ల వ్యవహారంలో అక్కడక్కడ నష్టం ఇష్టం' వంటి మాటల్లో ఈ మార్పు కనిపించింది

### 3.1.4 రకార ఉచ్చారణ

ఇక్కడ భాషలో పదాదిన కూడా 'ర' ను ఱ'గా ఉచ్చరించడం వినిపిస్తుంది ఉదా: ఱెండు, ఱూపాయ్‌లు

### 3.1.5 వర్ణవ్యాప్తి

పదాదిన 'ఏ,ఙ,ళ వర్ణాలు తప్ప మిగతా అన్ని వర్ణాలూ పదమ్మధ్యంగా అన్నివర్ణాలూ ఏర్పడుతాయి పదాంతంగా మాత్రం ఈ కింద పేర్కొన్న వర్ణాలే సాధ్యం

| | | |
|---|---|---|
| ల | - | హైస్కూల్ |
| ర | - | డాక్టర్ |
| మ | - | న్యాయమ్ |
| ద | - | హైదరాబాద్ |
| య | - | ఇర్వై, సప్లై |
| ట | - | కంప్లీట్ . |

### 3.1.6 వర్ణ మార్పిడి

ఈ కింద పేర్కొన్న వర్ణమార్పులు ఇక్కడ భాషలో అప్పుడప్పుడు వినిపిస్తాయి

(1) అచ్చులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| అ | > | ఇ | ఆకిర్కి | < | ఆకర్కి |
| అ | > | ఎ | దీపెం | < | దీపం |
| ఉ | > | అ | వేము | < | వాము |
| ఇ | > | ఉ | ఉంకో | < | ఇంకో |
| ఉ | > | ఇ | ఉందది | < | ఉందదు |
| ఎ | > | ఒ | రొండు | < | రెండు |

(2) హల్లులు

| | | | | | |
|---|---|---|---|---|---|
| ప | > | వ | వెంచుతారు | < | పెంచుతారు |
| | | | కనవడతాడు | < | కనబడతాడు |
| వ | > | ప | వెంకటేస్పర్లు | < | వెంకటేస్వర్లు |
| | | | ట్రాంస్పర్ | < | ట్రాన్స్వర్ |

ఈ పై మార్పు చదువురాని పామర జనాల్లోనే వినివించింది

| | | | | | |
|---|---|---|---|---|---|
| న | > | ల | లీలు | < | నీల్లు |
| ర | > | ల | చెలుగుతారు | < | చెరుగుతారు |
| | | | ముందల | < | ముందర |

| | | | | | |
|---|---|---|---|---|---|
| చ | > | శ | శిరె | < | చీరె |
| | | | శెరుకు | < | చెరుకు |
| చ | > | స | సూడు | < | చూడు |

చకారం సకారంగా మారడం చదువుకున్నవాళ్ళ భాషలో వైకల్పికంగానూ చదువురాని వాళ్ల భాషలో నిత్యంగానూ కనిపిస్తుంది

| | | | | | |
|---|---|---|---|---|---|
| స | > | చ | పుల్సు | < | పుల్సు |
| | | | చేర్లు | < | సేర్లు |
| | | | చారు | < | సారు |

ఈ మార్పు చదువుకోని పామర్ల భాషలోనే వినిపిస్తుంది వీళ్ళు చకార రూపాలే శిష్ట భాషారూపాలని భావించి పలికే అతిశోధిత రూపాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| స | > | శ | తీశి | < | తీసి |
| | | | జేశి | < | చేసి |

ఈ మార్పు అందరిలో కనిపిస్తూ ఉంటుంది కనుక దీన్ని ప్రాంతీయ లక్షణంగా భావించవచ్చు

## 3.1.7 సంయుక్త వర్ణాలు

రెండక్షరాల సంయుక్త వర్ణాలు అన్ని స్థానాల్లో పలుకుతున్నారు

| | |
|---|---|
| పదాది | ప్రత్తేకించి, క్లాసు, ప్లేయర్స్ |
| పదమధ్య · | లక్ష, ప్దస్టు, గొ్రలు, అంబలి |
| పదాంత్య · | క్లాస్‌మేట్స్ ప్లేయర్స్, కరంట్ |

మూడు వర్ణాలతో కూడిన సంయుక్తాక్షరాలు ఎక్కువగా పదమధ్యంగానే కనిపిస్తాయి చదువుకున్న వాళ్ల భాషలో పదాదిన 'స్త్రీ' అనే మాటలో మాత్రం కనిపిస్తుంది నాలుగు అక్షరాలతో కూడిన సంయుక్త వర్ణాలు కూడా చదువుకున్న వారిలోనే వినిపిస్తాయి. వీళ్లు ఇంగ్లీషుపదాలు ఎక్కువగా వాడటం మూలాన ఇవి ఏర్పడుతున్నాయి

ఉదాహరణకు 'ఎ[క్ట్స' అనే మాటలో పదమధ్యంగా నాలుగు వర్ణాలు పలకడం చూడవచ్చు

### 3.1.8 సమీకరణ

ఒక మాటలో ఉన్న ఒక ధ్వని దాని పరిసర ధ్వనిలాగా మారడాన్ని సమీకరణ అంటారు ఒక ధ్వని వరసలో దానికి ముందున్న ధ్వనిలాగా మారితే దాన్ని పురోగామి సమీకరణ అని తరవాతనున్న ధ్వని లాగా మారితే తిరోగామి అని అంటారు ఈ మార్పులు వ్యస్తపదాల్లోను సంధిలోను జరుగుతాయి కొన్నిటిని ఈ కింద ఉదహరించడం జరిగింది

| | | | |
|---|---|---|---|
| 1) | సంబంధం | - | సమ్మందం |
| | లగ్నం | - | లగ్గం |
| | సాహిత్యం | - | సాయిత్తం |
| 2) | ఇర్ + నూర్ | - | ఇన్నూరు |
| | పండగ + కి | - | పండక్కి |

## 3.1.9 వర్ణలోపం

### 3.1.9.1 వకారలోపం

చదువుకోని వాళ్ల భాషావ్యవహారంలో తాలవ్యాచ్చుల ముందున్న వకారం చాలా సందర్భాల్లో లోపిస్తుంది

| | |
|---|---|
| వెయ్యి | ఎయ్యి |
| వేషం | ఏషం |
| విపరంగ | ఇవరంగ |
| విడిది | ఇడిది |

చదువుకున్న వాళ్ల భాషా వ్యవహారంలో రెండురూపాలూ కనిపిస్తున్నాయి[3]

---

3 ఇక్కడ నిమ్నాచ్చులు సాధారణంగా ఓష్ఠీకరణం చెందుతాయి చదువుకున్న వాళ్లలో ఈ మార్పు వైకల్పికం కనుక రెండు రూపాలూ కనిపిస్తున్నాయి అని చెప్పవచ్చు

| | |
|---|---|
| వొడ్లు / వడ్లు | వొరి / వరి |
| వొదిన / వదిన | వొడ్డు / ఒడ్డు / వడ్డు |

వియ్యంకుడు / ఇయ్యంకుడు

ఇయ్యపురాలు / వియ్యపురాలు

వదిన / ఒదిన

వస్తున్న / అస్తున్న

### 3.1.9.2 హకార లోపం

చదువుకున్న వాళ్ల భాషలో వీటిని ఉచ్చరిస్తారు చాలామటుకు పదాది హకార రూపాలు ఇంగ్లీషు ఉర్దూ భాషల నుంచి వచ్చిన ఎరువు పదాలే

హారతి

హాని

హోటల్

హైస్కూల్

హాజర్

చదువులేని వాళ్లు ఈ ధ్వనిని లోపించి పలుకుతారు

హుషార్ > ఉషార్

హిమ్మత్ > ఇమ్మత్

హాల్ > ఆల్

పద మధ్యంలో చాలామటుకు ఈ వర్ణం లోపిస్తుంది ఇట్లా జరిగినప్పుడు కొన్ని మాటల్లో పూర్వ ధ్వని దీర్ఘం అవుతుంది

సహాయం > సాయం

మాహారాజు > మారాజు

ఫలహారం > పలారం

### 3.1.9.3 వర్ణాగమం

చదువుకోని వాళ్ల భాషా వ్యవహారంలో పదాదిన సకారంతో కూడిన సంయుక్తాక్షరాల

ముందు ఇకారం చేర్చి పలుకడం ఎనిపిస్తుంది ఇది ఉర్దూ భాష ప్రభావం వల్ల ఏర్పడిన మార్పు[4]

| | | |
|---|---|---|
| స్కూల్ | > | ఇస్కూల్ |
| స్టాంపు | > | ఇస్టాంపు |
| స్టేషం | > | ఇస్టేషం |

అప్పుడు, ఇప్పుడు అవి, ఇవి వంటి రూపాల ముందు చదువుకోని వాళ్ల భాషలో గకారం చేరుతుంది

| | | |
|---|---|---|
| అవి | > | గవి |
| ఇవి | > | గివి |
| అప్పుడు | > | గప్పుడు |
| ఇప్పుడు | > | గిప్పుడు |
| ఇంతంత | > | గింతంత |

వీళ్ల భాషలోనే సంయుక్తాక్షరాల మధ్య అచ్చు చేరి అసంయుక్తాలుగా మారిన రూపాలు కూడా కనిపిస్తాయి ఉదాహరణకు శ్రీశైలం బదులు షిరిశైలం'గా పలకడంలో ఈ పరిణామం చూడవచ్చు

### 3.1.9.4 ఓష్ఠీకరణ

ఇక్కడ తెలుగులో పదాది వకారం వొకారంగా మారుతుంది అంటే వకారంలోని అత్వం ఒత్వంగా మారి వకారాన్ని ఓష్ఠీకృతం చేస్తుంది

| | | |
|---|---|---|
| వొరి | > | వరి |

### 3.1.9.5 తాలవ్యీకరణ

దంత్యమైన త, ద లు పదమధ్యంలో తాలవ్యమైన యకారపరంగా ఉన్నప్పుడు ప్రమాణభాషలో అవి సాధారణంగా 'చ, జ లుగా మారుతాయి కానీ ఇక్కడ

4 ఉర్దూ భాషలో పదాదిన ఈ హల్లుల పరస సాధ్యంకాదు (ఖాదర్ మోహిద్దిన్ ఎన్ 1980 28)

విద్యావంతుల భాషలో రెండురూపాలు - అంటే తాలవ్యీకృతమైన రూపాలు కాని రూపాలు. రెండూ పర్యాయోపయోగంలోనూ ఉన్నాయి

విద్యార్థులు / విజ్జార్థులు

మజ్జెలో / మధ్యలో

వైజ్జెం

ఉజ్జోగం / ఉద్యోగం

పజ్జెనిమిది

ఇదిలా ఉండగా, చదువురాని వారి భాషలోనూ, కొంత ప్రాథమిక విద్యను అభ్యసించినవారిలోనూ యకారం తకార దకారాలతో సంపూర్ణంగా సమీకృతమైన రూపాలు ఎక్కువగా వినిపిస్తాయి

పద్దెం

మద్దెలో

ఉద్దోగం

సాయిత్తెం

పత్తేకించి

### 3.1.9.6 మహాప్రాణత్వం

ఇక్కడ విద్యావంతుల భాషలో మహాప్రాణోచ్చారణ ఉన్న రూపాలు వినిపించినప్పటికీ ఈ ధ్వనుల ఉచ్చారణ ఇక్కడ తక్కువే అని చెప్పవచ్చు బాగా చదువుకున్న వారిలో కూడా ఒకేమాటను ఒకసారి ఒత్తుతోను మరోసారి ఒత్తు లోపించి పలకడం కూడా కనిపిస్తుంది ఉదాహరణకు వికారాబాద్‌లో లెక్చరర్‌గా పనిచేస్తున్న ఒక వ్యవహర్త భాషలో ఈ విధమైన ద్విముఖపరిణామం కనిపిస్తుంది. మచ్చుకు ఈ కింది పదాలను చూడండి

విద్యార్థులు / విద్యార్తులు

అభివృద్ధి / అభివృద్ది

లేని చోటకూడా ఒత్తు చేర్చి పలికే సందర్భాలు కూడా ఉన్నాయి

ఝూతీయ భావాలు * < జాతీయ భావాలు

నిరక్షరాస్యుల్లో ఒత్తులు లోపించిన రూపాలే వినిపిస్తాయి

యాబై

కర్సు

దీన్నిబట్టి ఒత్తులు పలకడం శిష్టభాషాలక్షణం అని దాన్ని అనుసరించే ప్రయత్నంలో ఇక్కడ ప్రజలు భిన్నరకాలుగా ఉచ్చరిస్తున్నారని భావించవచ్చు

### 3.1.9.7 మూర్ధన్యత్వం

మూర్ధన్య ళకార ఉచ్చారణ ఈ ప్రాంతంలో చాలా తక్కువ వినిపిస్తుంది విద్యావంతుల్లో కూడా ద్విరుక్త ళ కార రూపాలను దంతమూలీయ పర్యాయ రూపాలుగా పలకడం వినిపిస్తాయి

పిళ్ళకి / పిల్లకి

కోళ్ళను / కోల్లను

నీళ్ళు / నీల్లు

### 3.1.9.8 వర్ణవ్యత్యయం

ఇక్కడ చదువుకోని వారిలో రకారాంతపు నామపదాల బహువచన రూపాల్లో మార్పు ఎక్కువగా కనిపిస్తుంది

గొర్లు > గొర్రెలు

చెర్లు > చెర్రెలు

ఒర్లు > ఒర్రెలు

## 3.2 నామ విభాగం

### 3.2.1 బహువచనం

(1) బహువచన ప్రత్యయం -'లు[5] ఈ ప్రత్యయం చేరినప్పుడు కొన్ని బహువచన రూపాల్లో ఎటువంటి మార్పు ఉండదు

| | |
|---|---|
| పాత్రలు | రోజులు |
| దెబ్బలు | నేములు |
| టీమ్‌లు | పైసలు |
| గుంజలు | రెక్కలు |
| కట్టెలు | కుండలు |
| పండుగలు | పూజలు |
| బొక్కలు | |

(2) పదాంత మకారం లోపించి దాని ముందున్న అచ్చు దీర్ఘమవుతుంది

| | | |
|---|---|---|
| రకం+లు | > | రకాలు |
| సమ్మందం+లు | > | సమ్మందాలు |
| చటం+లు | > | చట్టాలు |
| బాగోతం+లు | > | బాగోతాలు |
| అవకాషం+లు | > | అవకాషాలు-లు |

(3) ఈ కింది మాటల్లో పదాంత ఇకారం-ఉకారంగా మారుతుంది ఈ మార్పుకు లోనైన ధాతుగత ఉకారం ఒక్కో అప్పుడు లోపించడం కూడా జరుగుతుంది

---

5 చదువుకున్న వాళ్ల ఖాషలో ఇంగ్లీష్ ఖాషా ప్రయోగాలు ఎక్కువగా ఉంటాయి వీళ్ల ఖాషా వ్యవహారంలో ఇంగ్లీష్ మాటలకు తెలుగు ప్రత్యయం చేరిన రూపాలను వాడటమే కాక ఖహువచన రూపాలను యధాతథంగా వాడడం కూడా ఉంది

ఉదా (అ) టీమ్-లు పార్టీ-లు

(ఆ) లీడర్-సు కోర్స్-అస్

| | | |
|---|---|---|
| విద్యార్థి + లు | > | విద్యార్థులు |
| పని + లు | > | పనులు (> పన్లు) |
| నొప్పి + లు | > | నొప్పులు |
| సూది + లు | > | సూదులు |
| కత్తి + లు | > | కత్తులు / కత్యాలు[6] |

(4) ఈకింది నామ పదాల్లో ధాత్వంత డకార లకారాలూ రెండక్షరాల మాటల్లో ఉన్న ద్విత్వ లకార నకారాలు న్డ్ గా మారుతాయి[7]

| | | |
|---|---|---|
| తమ్ముడు + లు | > | తమున్డ్ళు (తమ్ముండ్లు) |
| తొట్టెల + లు | > | తొట్టెన్డ్ళు (తొట్టెండ్లు) |
| యారాలు + లు | > | యారాన్డ్ళు (యారాండ్లు) |
| కోడలు + లు | > | కోడన్డ్ళు (కోడండ్లు) |
| కొడవలి + లు | > | కొడవన్డ్ళు (కొడవండ్లు) |
| గొడ్డలి + లు | > | గొడ్డన్డ్ళు (గొడ్డండ్లు) |
| ఏడు + లు | > | ఏన్డ్ళు (ఏండ్లు) |
| ఇల్లు + లు | > | ఇన్డ్ళు (ఇండ్లు) |
| ముల్లు + లు | > | మున్డ్ళు (ముండ్లు) |
| పన్ను + లు | > | పన్డ్ళు (పండ్లు) |
| కన్ను + లు | > | కన్డ్ళు (కండ్లు) |

(5) రెండక్షరాల మాటల్లో బహువచన ప్రత్యయం ముందు ధాత్వంత డి డు ల స్థానంలో ళకారం చేరుతుంది

| | | |
|---|---|---|
| కోడి + లు | > | కోళ్లు / కోల్లు |
| తాడు + లు | > | తాళ్లు / తాల్లు |

---

6 బహువచన ప్రత్యయం ముందు యడాగమం అయిన ఈ రూపం చదువుకోని వాళ్లల్లో నమోదయింది ఈ రకంగా యడాగమం అయిన రూపాలు ఆదిలాబాద్ జిల్లా భాషలో కూడా నిరక్షరాస్యుల్లో ఉన్నట్లు తెలిసింది (చూ ఆదిలాబాద్ మాండలికం తెలుగు అకాడమి ప్రచురణ 1985 16)

7 చదువుకున్నవాళ్ల భాషలో ద్విత్వ లకార/ళకారాలతో కూడిన రెండు రకాల బహువచన రూపాలు ఉన్నాయి ఉదా కోడల్లు / కోడళ్ళు వాళ్ళు / వాల్లు వంటివి

వాడు + లు > వాళ్లు / వాల్లు

పై బహువచన రూపసాధనలో మార్పులు ఈ క్రమంలో జరుగుతాయి

అ) పదాంత అచ్చు లోపం

ఆ) పదాంత మూర్ధన్య ధ్వని అయిన డకారం ప్రభావం వల్ల ప్రత్యయంలోని లకారం ళకారంగా మారుతుంది

ఇ) పదాంత డకారం ళకారంగా మారుతుంది

పైన సూచించిన మార్పులను పరస్పర సమీకరణగా పేర్కొనవచ్చు.

(6) కింద ఉదహరించిన మాటల్లో ధాత్వాంత ఇకార ఉకారాలు లోపించి బహువచన ప్రత్యయంలో ఉన్న లకారం ధాతువులో ఉన్న మూర్ధన్య ధ్వని అయిన డకారం ప్రభావం వల్ల మూర్ధన్యీకృతమవుతుంది

పండు + లు > పండ్-లు > పండ్ళు > (పండ్లు)
బండి +లు > బండ్-లు > బండ్ళు > (బండ్లు)
గుండు +లు > గుండ్-లు > గుండ్ళు > (బండ్లు)

(7) పేను చేను పదాల బహువచన రూపాలు ఈ కింది విధంగా ఉన్నాయి

పేను + లు > (అ) పేన్లు (పేన్లు)
(ఆ) పేన్డ్లు (పేండ్లు)

చేను +లు > (అ) చేన్లు (చేన్లు)
(ఆ) చేన్డ్లు (చేండ్లు)

కాని 'మాను'కి బహువచన రూపం 'మాను గానే ఉంది

(8) 'పొయ్యి, చెయ్యి/చేయి, వెయ్యి / మేయి, రాయి'లకు బహువచన రూపాలు ఈ కింద పేర్కొన్న విధంగా ఉన్నాయి

చేతి + లు > చేతులు[8]

8 దీని విషయంలో ద్వితీయాది విభక్తి రూపానికి 'లు చేరుతుంది పైన (3) లో పేర్కొన్న వాటి లాగ బహువచన ప్రత్యయంలో ఉన్న ఉకారంలోకి దానికి ముందున్న ఇకారం సమీకృతమవుతుంది

వేయి + లు > వేలు
రాయి + లు > రాళ్లు (రాళ్ళు)
పొయ్యి + లు > పొయ్లు

(9) రెండక్షరాల మాటల్లో పదాంత ఉకారం లోపించి లకారం ళ కారంగా మారుతుంది అపై ప్రత్యయం లో ఉన్న లకారం దీని ప్రభావం వల్ల ళ కారంగా మారుతుంది

తోలు + లు > తోలలు / తోళ్ళు
తేలు + లు > తేలలు / తేళ్ళు
వేలు + లు > వేలలు / వేళ్ళు
కాలు + లు > కాలలు / కాళ్ళు

చదువుకున్న వాళ్ల భాషలో కూడా మూర్ధన్యసహిత బహువచన రూపాలు, లోపించిన రూపాలు రెండూ ఉన్నాయి మూర్ధన్యత లోపించిన రూపాలు ప్రాంతీయ రూపాలుగా భావించవచ్చు ఇక్కడ ఈ రూపాలు ఇంకా పరిణామ దశలోనే ఉన్నట్లు భావించవలసి ఉంటుంది

(10) రుకారాంత నామాల్లో బహువచన ప్రత్యయం చేరినప్పుడు రేఫకు బదులు ళ కారం చేరిన రూపాలు ఈ మార్పుకు లోనుకాని రూపాలు రెండూ వినిపిస్తాయి[9]

వేరు + లు > వేర్లు / వేళ్ళు
గోరు + లు > గోర్లు / గోళ్ళు
నోరు + లు > నోర్లు / నోళ్ళు
ఊరు + లు > ఊర్లు / ఊళ్ళు
కూతురు + లు > కూతుర్లు / కూతుళ్ళు

పైన (9) లో పేర్కొన్నవాటి లాగా ఈ బహువచన రూపాలుకూడా పరిణామ దశలో ఉన్నాయని భావించవచ్చు

---

9 కాని పేరు, కారు డాక్టరు కి బహువచన రూపాలు పేర్లు కార్లు డాక్టర్లు గానే ఉన్నాయి

(11) చెట్టు కట్టు మెట్టు పుట్ట మొ మాటల్లో ఉన్న పదాంత అచ్చు లోపించి ద్విరుక్త ట కారం అద్విరుక్తంగా మారుతుంది

| | | |
|---|---|---|
| చెట్టు + లు | > | చెట్లు |
| మెట్టు + లు | > | మెట్లు |
| కట్టు + లు | > | కట్లు |
| పుట్టి + లు | > | పుట్లు |

## 3.2.2 విభక్తి ప్రత్యయాలు: అనుబంధ పదాలు

### (1) ద్వితీయా విభక్తి

-ని/-ను[10] నన్ను నిన్ను
లైన్ను
మనల్ని, దీన్ని
వాళ్లని యెవెన్ని
పంతుల్ని/పంతుల్ను

### (2) చతుర్థీవిభక్తి

కి/కు నీకు నాకు మనకు/మనకి
స్టేడిమ్‌కు దేవతకు, చుట్టాలకు
ఆమెకి దేవునికి
పిల్లగానికి
దేవున్నకు
మిగతావాన్లకు

తెలుగులో సాధారణంగా ద్వితీయ, చతుర్థీ విభక్తి ప్రత్యయాల విషయంలో ఇకారాంత పదాల తరవాత ని కి లు, ఇతర సందర్భాల్లో ను కు చేరుతాయి కాని ఇక్కడ కూడా ఆధునిక తెలుగు వ్యవహార భాషలో లాగానే ఇకారాంతేతర

10 ద్వితీయా విభక్తి ప్రత్యయం బదులు చతుర్థీ విభక్తి ప్రత్యయం కి వాడినసందర్భాలు కూడా అక్కడక్కడ ఉన్నాయి ఈ లక్షణం చదువున్న వాళ్లల్లోను చదువులేని వాళ్లల్లోను కనిపించింది ఇది హిందీ-ఉర్దు భాషా ప్రభావం వల్ల ఏర్పడ్డ ప్రాంతీయ లక్షణంగా భావించవచ్చు వివరాలకు చూ ప్రాంతీయ లక్షణాలు

సుందరయ్య గ్రంథాలయ
A C No. 90469

పదాల తరవాత 'ని, కి లు చేరిన రూపాలు కూడా వినిపిస్తాయి ను, కు' లతో కూడిన రూపాలే బహుళవ్యాప్తిలో ఉన్నప్పటికీ, 'ని, కి' లు చేరిన రూపాలు కూడా ఇక్కడ పర్యాయ ప్రవృత్తిలో ఉన్నాయని పైన ఉదహరించిన 'పంతుల్ని / పంతుల్ను, 'మనకు / మనకి వంటి మాటలనుంచి స్పష్టమవుతుంది ఈ పరిణామాలు అన్ని వర్గాలవారిలో కనిపిస్తోంది ఇది రేడియో టీవీ వంటి అధునిక ప్రచార సాధనాల వల్ల ఏర్పడుతున్న మార్పుగా పరిగణించవచ్చు

## (3) తృతీయా విభక్తి

తో, తోటి, తోని

కుంచతోని

వాటితోటి

కట్టెతో

సహచారి సంబంధార్థకంలో కూడా తృతీయా విభక్తి ప్రత్యయాలను ప్రయోగిస్తారు

బాయిన్‌తోని మాట్లాడుతె

బీహార్‌తోటి ఆడినం

## (4) పంచమీ విభక్తి

'నుంచి / నుండి , కాలస్థలార్థకాలగానూ, 'సుంది' [2] కాలార్థం లోనూ వాడుతారు

చెంచెల్ పేట్ నుంచి

కాలేజి ఎస్టాబ్లిష్ అయ్‌నప్పట్నుంచి

మార్నింగ్ వ్రైట్ నుండి

బావి నుండి

అప్పట్‌సుంది

11 ప్రాచీన రూపమైన పంచమీ విభక్తి ప్రత్యయ రూపం నుండి ఇక్కడ నిలిచి ఉన్న ప్రాంతీయ లక్షణంగా భావించవచ్చు

12 సుంది అనే ప్రత్యయం చదువులేని పామరుల భాషలోనే ఉన్నట్టు సేకరించ సమాచారాధారంగా తెలుస్తోంది

ఇక్కడ చదువుకున్న వాళ్ల భాషలో ప్రాచీన రూపమైన 'నుండి', అధునిక తెలుగు రూపమైన 'నుంచి' రెండూ వినిపించినా నుంచి రూపాలకే బహుళ వ్యాప్తి ఉంది

## (5) సప్తమీ విభక్తి

'లో/ల లోన, లోపల, లోపట' కాలస్థలార్థాల్లోను, 'అన, అల్ల' స్థలార్థం లోను వాడుతారు.

గుల్లోపల (గుడి లోపల)
పందొమ్దొందల అర్వయ్ ఆర్ లోపల
మూడు కిలోమీటర్ల లోపట
క్లాస్‌రూమ్ లోపట
నైన్టీ సిక్టీయ్టెట్ లోపట
ఉస్కొన్యల
కడ్పుల
కొత్తకుండలో
పిల్లగాడి మాడన
పార్టీలల్ల
ప్రజలల్ల
దూరాన
అప్పటి కాలాన

## పర అనుబంధకాలు

(1) వరకు — కాల స్థల అర్థాల్లో
క్లాస్‌రూమ్ వరకు
యైట్ నుండి వన్‌టెన్ వరకు

| | |
|---|---|
| (2) గురించి | • దాన్ని గురించి |
| | అస్తుల గురించి |
| (3) కొరకు | • నల్గురు కొరకు |
| | స్పోర్ట్స్ కొరకు |
| | బాల్‌కొరకు |
| (4) వల్ల | • కష్టపడ్డంవల్ల |
| | కాలేజిరావడంవల్ల |
| (5) కెల్లి | • దాన్ దిక్కుకెల్లి |
| | మొదల్‌కెల్లి |
| | ఫ్లాటొలల్లకెల్లి |
| (6) కాడ | గుడికాడ |
| | చెట్టుకాడ |
| (7) తాన | నాతాన |
| | మాతాన |
| (8) కంటె | వాని కంటె నేన్ పెద్ద |
| (9) దంక/దాంక/దాక | కొన దంక |
| | పన్నెండు గంట్ల దాక |
| | నచ్చె దాంక |
| | ఒంటిగంట దాక |

'కొరకు అనే మాటకు తుల్యంగా ఆధునిక తెలుగులో కోసం అనే మాటని సాధారణంగా వాడుతారు ఈ కొరకు అనే పర ప్రత్యయం ఇక్కడ విద్యావంతుల్లో కూడా కనిపించే ప్రాంతీయ రూపం కాగా 'కాడ తాన, కెల్లి దాక/దాంక అనేవి ఎక్కువగా చదువులేని వాళ్ల భాషావ్యవహారంలో వినిపించే ప్రాంతీయ మాటలు

## 3.2.3 సంఖ్యా పదాలు

ఇక్కడ సంఖ్యా పదాల వాడుక విషయంలో విద్యావంతులు కొద్దిపాటి ఉచ్చారణ బేధాలక్కు తప్పించి 100 వరకు ఎక్కువగా ఆధునిక వ్యవహార రూపాలనే వాడుతున్నట్టు తెలుస్తోంది చదురానివాళ్లు 14, 90 సంఖ్యలను మాత్రం మూర్ధన్యీకృత రూపాలైన 'పఢ్నాలుగు' అని, 'టొంభై' అని పలుకుతారు [4] అదే విధంగా 100ను మాటలతో సూచించేటప్పుడు 'నూరు' అనే మాట ఎక్కువ ప్రచారంలో ఉంది 200లను, 300లను సూచించటానికి ఈ కింద పేర్కొన్న మాటలు వాడుకలో ఉన్నాయి

ఇన్నూరు / రెండు వందలు / దోసవ్

మున్నూరు / మూడువందలు / తీన్‌సవ్

వీటిలో 'ఇన్నూరు, మున్నూరు అనే తెలుగు మాటలు, ఉర్దూ ప్రభావం వల్ల వాడుకలో•చేరిన దోసవ్ తీన్‌సవ్ లు ప్రాంతీయాలని భావించవచ్చు

వెయ్యి లక్ష, కోటి అనే సంఖ్యా పదాల్లో మార్పులేదు చదువులేని పామరుల భాషలో మాత్రం సమీకృత రూపం 'లచ్చ' కూడా వినిపిస్తుంది [5]

మనుషుల్ని లెక్కించేటప్పుడు మూడు నుంచి ఏడు వరకు మానవ బహువచన ప్రత్యయం 'గురు ఆపై సంఖ్యలకు మంది చేరుతాయి

| | |
|---|---|
| ముగ్గురు | ఏడ్గురు |
| నల్గురు | ఎన్మిదిమంది |
| అయ్దుగురు | తొమ్మిదిమంది |
| ఆర్గురు | పదిమంది |

---

14 ఈ రూపాలు అదిలాబాద్ నల్గొండ జిల్లాల్లో కూడా ఉన్నాయి కనుక దీన్ని తెలంగాణాకు పరిమితమైన దానిగానే లేదా ఈ రెండు ప్రాంతాలకు పరిమితమైన ప్రాంతీయ లక్షణం గానే భావించవలసి ఉంటుంది

15 ఇవేకాక మరికొన్ని ఉర్దూ భాషలోని సంఖ్యాపదాలు కూడా వాడుతుంటారు ఉదా: దివ్వాన బారాన వంటివి

| | |
|---|---|
| నూరుమంది | వెయ్యిమంది |
| నూటొక్కమంది | లక్షమంది |

ఒక ఆడ మనిషిని సూచించటానికి ఒకతె, ఒకామె' అని ఒక పురుషుడిని సూచించటానికి 'ఒకడు' అనే మాటలు వాడుతున్నారు అలాగే ఒక వ్యక్తిని సూచించటానికి 'ఒకరు' అనేమాట వాడుతారు

### 3.2.4 నామ నిష్పాదకాలు [16]

**(i) కృదంతాలు:** క్రియలకు 'ట, డి, అకం, త' ప్రత్యయాలు చేర్చగా ఏర్పడే రూపాలు ఇక్కడ కనిపిస్తాయి

| | | | | |
|---|---|---|---|---|
| (1) | -ట | ఆడు | - | ఆట |
| | | పాడు | - | పాట |
| | | పండు | - | పంట |
| | | వండు | - | వంట |
| (2) | -త | కోయు | - | కోత |
| (3) | -డి | తిను | - | తిండి |
| (4) | -అకం | అమ్ము | - | అమ్మకం |
| | | పంచు | - | పంచకం |
| | | నేర్చు | - | నేర్చకం |
| | | ఇచ్చు | - | ఇచ్చకం |

**(ii) తద్ధితాలు :**

| | | | | |
|---|---|---|---|---|
| (1) | తనం | దొంగ | - | దొంగతనం |
| | | లంచగొండి | - | లంచగొండితనం |
| | | మంచి | - | మంచితనం |

---

16 సాధితరూపాలు అన్నీ నామపదాలే కనుక ద్వంద సమాసాలను యుగళ శబ్దాలను కూడా నామనిష్పాదకాల కింద చేర్చడం జరిగింది

(2) సర్వనామాలు చేర్చడం ద్వారా సాధించే రూపాలు [17]

పాలైన / పాలాయన < పాలు + అయన

కుమ్మరైన / కుమ్మరాయన < కుమ్మరి + అయన

**(iii) ద్వంద సమాసాలు**

అత్తమామలు

పూలుపండ్లు 'నిశ్చితార్థం'

తల్లిదండ్రులు

అక్కచెల్లెండ్లు

**(iv) యుగళశబ్దాలు**

కట్నం గిట్నం

శేర్వాన్లు గిర్వాన్లు

కూలినాలి

ఇంగ్లీష్ పింగ్లీష్

## 3.3 క్రియా విభాగం

### 3.3.1 సకర్మక, ప్రేరణార్థకాలు

అకర్మక క్రియలకు 'పు, ఇంచు/ఇచ్చు, పించు / పిచ్చు చేర్చినప్పుడు అవి సకర్మక క్రియలు అవుతాయి ఈ ప్రత్యయాలనే సకర్మక క్రియలకు చేరిస్తే అవి ప్రేరణార్థకాలు అవుతాయి

| | | |
|---|---|---|
| లేచు | - | లేపు |
| చచ్చు | - | చంపు |
| పండు | - | పండించు |
| చేయు | - | చేయించు |

---

17 ఈ ప్రాంతంలో వాడికి అదికి బదులుగా గౌరవ సూచకమైన ఆమె అయన చేరుతాయి

ఆడు - ఆడించు
మొక్కు - మొక్కివిచ్చు

ఈ పైన పేర్కొన్నవి కాక ఈ కింద చూపిన రూపాలు కూడా ప్రేరణార్థకాలుగా ప్రయోగిస్తారు

కూర్చుండబెట్టు
తగల్పెట్టు ( < తగలపెట్టు)

### 3.3.2 సమాపక క్రియలు

**3 3 2 1 ప్రార్థనాద్యర్థకం** ఏకవచనంలో ఇచ్చు తెచ్చు, లేచు కలియు పోవు' క్రియల ప్రార్థనాద్యర్థక రూపాలు ఈ కింద విధంగా ఉన్నాయి

ఇచ్చు - ఇయ్ / ఇయ్యి
లేచు - లే
తెచ్చు - తే
కలుగు - కలువ్ / కలూ

'నడుచు పిలుచు,' క్రియలు 'నడువ్ పిలువ్'లగానూ, క్రియాంతపు వుకారం లోపించిన రూపాలు 'నడూ పిలూ లగానూ వినిపిస్తాయి

బహువచన రూపాల్లో ప్రామాణిక భాషలో అండి' చేరిన రూపాలతో పాటు 'ఉ(ని ఉం(డి అం(డి తో కూడిన రూపాలు కూడా వినిపిస్తాయి [18]

చెయ్యండి / చేయుం(డి / చేయు(ని
పెట్టండి / పెట్టుం(డి
కలవండి / కలువుం(డి / కలుం(డి
నడవండి / నడుం(డి
పిల్వండి / పిల్వుండి

18 'రాండి / రాం(డి పోండి / పోం(డి పిల్వుం(డి వంటి రూపాలు నిజామాబాద్ జిల్లా భాషలో కూడా ఉన్నాయి **(తెలుగు మాండలికాలు, నిజామాబాద్** జిల్లా 1985 . 16)

చెప్పండి / చెప్పుండ్రి / చెప్పుని

రండి / రాండి / రాండ్రి

పొండి / పోండ్రి / పోండి

తెండి / తేండ్రి

లెండి / లేండి / లెవ్వుండ్రి / లెవ్వుని

ధాత్వాంత దీర్ఘస్వరం తరవాత అండి' చేరడమూ ప్రార్థనాద్యర్థక బహువచన రూపాల్లో 'ఉండి / ఉండ్రి ' చేరడమూ అనే విషయాలను ప్రాంతీయ లక్షణాలుగా భావించవచ్చు ఇక్కడ బాగా చదువుకున్న వాళ్ల వ్యవహారంలో కూడా ప్రామాణిక రూపాలతో పాటు ఈ ప్రాంతీయ రూపాలు కూడా ఉన్నాయి

**3 3 2 1 ఉభయ ప్రార్థనార్థకం** ధాతువుకు దాం' ప్రత్యయం చేర్పడం ద్వారా ఈ రూపాలు ఏర్పడతాయి

చేద్దాం

ఒద్దాం

వెల్దాం

పెడ్దాం

ఈ రూపాలు ఇక్కడ వ్యవహారంలో బహుళవ్యాప్తిలో ఉన్నాయి కానీ వీటితోపాలు క్రియాధాతువుకు 'తాం / తం చేర్చిన ఉభయ ప్రార్థనార్థక క్రియా రూపాలు అక్కడక్కడ వాడుకలో వినిపిస్తాయి

చేతాం

కొంతం (< కొందాం)

పోతాం

ఈ రూపాలు తెలంగాణా ప్రాంతంలో భాగమైన కరీంనగర్ అదిలాబాద్ జిల్లాల్లో

కూడా వాడుకలో ఉన్నాయి[19] కనుక పర్యాయోపయోగంలో ఉన్న ఈ ప్రత్యయ వైవిధ్యాన్ని తెలంగాణా ప్రాంతీయ లక్షణంగా భావించవచ్చు ఈ విషయమే చర్చిస్తూ రాధాకృష్ణ (1971-30) తెలుగుభాషలో ఉభయ ప్రార్థనార్థకత్వానికీ భవిష్యదర్థకత్వానికీ మధ్య భేదాన్ని ఆయా ప్రత్యయాలలో ఉన్న శ్వాసనాదాల భేదం వల్ల సాధించటం జరుగుతోందనీ, ఇదే భేదాన్ని ప్రత్యయంలో ఉన్న అచ్చుల హ్రస్వ దీర్ఘ భేదంతో సాధించటం జరుగుతోందని అభిప్రాయపడ్డారు

**3.3.2.3 నిశ్చయార్థకం** క్రియా ధాతువులకు 'అలె, అల' ప్రత్యయాలు చేర్చడం ద్వారా ఈ రూపాలు ఏర్పడతాయి

ఆడ్పియ్యాల

చెయ్‌పిచ్కోవాలె

రాసియ్యాలె

ప్రమాణ భాషలో 'ఆలి తో కూడిన రూపాలు ఉండగా ఇక్కడ బాగా చదువుకున్న వాళ్ళ భాషావ్యవహారంలో కూడా 'అలె తో కూడిన నిశ్చయార్థక క్రియా రూపాలకే బహుళ వ్యాప్తి ఉంది ఇది ఇక్కడి ప్రాంతీయ లక్షణంగా పేర్కొనవచ్చు

**3.3.2.4 తద్ధర్మార్థకం** ప్రామాణిక తెలుగు భాషలో క్రియాధాతువుకు తా/ టా, తున్/టున్' చేర్చడం ద్వారా తద్ధర్మార్థకం సాధించడం జరుగుతుంది కానీ, ఇక్కడ దీనికి భిన్నంగా హ్రస్వరూపమైన 'త చేర్చడంవల్ల సాధించటం జరుగుతోంది

| | | |
|---|---|---|
| ఉత్తమ పురుష | ఏ | వస్త / వస్తా |
| | బ | వస్తం / వస్తాం |
| మధ్యమ పురుష | ఏ | వస్తవు / వస్తవ్ / వస్తావు |
| | బ | వస్తరు / వస్తారు |

---

19 తెలుగు మాండలికాలు 1 అదిలాబాద్ జిల్లా 1975 33
2 కరీంనగర్ జిల్లా 1971 30
3 నిజామాబాద్‌జిల్లా 1985 18

| | | | |
|---|---|---|---|
| మధ్యమ పురుష | ఏ | మహత్ : | వస్తడు / వస్తాడు / అత్తడు |
| | | మహదితర | వస్తది/ వత్తాది/ అత్తది/ వస్తుంది |
| | బ | మానవ · | వస్తారు / వస్తరు / అత్తరు |
| | బ | మానవేతర · | వస్తాయి / వస్తయి / అత్తయ్ |

హ్రస్వరూపంగా వినిపించే ఈ కాలబోధకం ఈ ప్రాంతపు భాషాలక్షణంగా భావించవచ్చు చదువుకున్న వాళ్ల భాషలో హ్రస్వదీర్ఘ రూపాలు రెండూ పర్యాయ ఉపయోగంలో ఉన్నాయి వీళ్లల్లో ఈ స్థితి ఆధునిక రూపాలను అనుసరించే పరిణామ దశన్ను సూచిస్తుంది

తద్ధర్మార్థక క్రియలో ఉత్తమపురుష ఏకవచన ప్రత్యయం సాధారణంగా లోపిస్తుంది నిరక్షరాస్యుల్లో హ్రస్వరూపాలే వినిపిస్తాయి వీళ్ల భాషా వ్యవహారంలోనే ధాతుగత చకార సకారాలు కాలబోధక ప్రత్యయంలోని త కారంతో సమీకృత మయిన రూపాలు కనిపిస్తాయి

**3.3.2.5 భూతకాలార్థకం** ఈ ప్రాంతంలో కింద పేర్కొన్న భూతకాల క్రియలు ఉన్నాయి

(1) తి / టి అనంత క్రియల తరవాత 'టి ప్రత్యయం ఇతర క్రియల తరవాత తి చేరుతాయి

(అ) ఉంటి
ఉంటిమి
ఉంటివి
ఉంటిరి
ఉండిరి / ఉంౘ్రి

(ఆ) కలిస్తి
కలిస్తిమి
కలిస్తివి
కలిస్తిరి

(2) -ఏ- ఈ కాల ప్రత్యయం అనంత క్రియల తరవాతనూ, ప్రథమ పురుషలో అమహద్వాచక ప్రత్యయం 'ది ముందూ చేరదు

పాస్ అయ్యాను

చదివేను

ఈ ప్రత్యయంతో కూడిన భూతక్రియలు బాగా చదువుకున్న వాళ్ల భాషలో ఇతర బోధకాలతో కూడిన రూపాలతో పర్యాయ ప్రవృత్తిలో ఉన్నాయి విద్యాభ్యాసన వల్లనూ, ప్రచారసాధనాల ప్రభావం వల్లనూ చేరిన ఈ ప్రామాణిక భాషారూపానికి ఇక్కడ అంత ప్రచార ప్రాచుర్యంలేనట్లు గోచరిస్తోంది

పిల్చుంటి

ఉన్నుంటి

పిల్చుంటిమి

పిల్చుంటివి

పిల్చుంటిరి

ఇటువంటి రూపాలు ఇతర ప్రాంతాల్లో కూడా ఉన్నాయి

## 3.3.3 అసమాపక క్రియలు

### 3.3.3.1 శత్రర్థకం

(1) ఇక్కడ విద్యావంతుల భాషలో ప్రమాణభాషలో లాగానే క్రియా ధాతువుకు తూ /టూ' చేర్చి వాడుతారు

ఆడుతూ

ఒస్తూ

ఉంటూ

(2) క్రియాధాతువుకు 'కుంట /కుంటా ప్రత్యయం చేర్చడం ద్వారా ఏర్పడే శత్రర్థక క్రియారూపాలు ఇక్కడ కూడా వాడుకలో ఉన్నాయి

ఇచ్చుకుంట
పిల్చుకుంట
పాడుకుంట
తీస్కుంట
తిరుక్కుంట

ఈ రూపాలు నిరక్షరాస్యుల్లో బహుళవ్యాప్తిలో ఉండగా విద్యావంతుల భాషా వ్యవహారంలో పైన పేర్కొన్న ప్రామాణిక రూపాలతో పాటు ఇవి కూడా బాగా వాడుకలో ఉన్నాయి కనుక దీన్ని ప్రాంతీయ లక్షణంగా భావించవచ్చు

### 3.3.3.2 క్త్వార్థకం

క్రియాధాతువుకు 'ఇ ప్రత్యయం చేరిన క్త్వార్థక రూపాలు ఇక్కడ ఉన్నాయి

బస్సు ఎక్కేసి
దిగి
తోల్కొచ్చి
ఎల్లగొట్టి

### 3.3.3.3 చేదర్థకం

తెలుగులో క్రియాధాతువుకు తె తే / టె టే' ప్రత్యయం చేర్చడం ద్వారా చేదర్థక క్రియలు ఏర్పడతాయి

చేస్తే / చేస్తె
ఉంటే / ఉంటె

ఇక్కడ విద్యావంతుల వాడుకలో హ్రస్వదీర్ఘ రూపాలు రెండూ వాడుకలో ఉన్నాయి ఇందుకు ఉదాహరణగా మేడ్చల్ వాస్తవ్యులైన ఒక లెక్చరర్ మాట్లాడిన వ్యవహార ఖండికలో ఈ రెండు రూపాల వాడిక స్పష్టంగా కనిపిస్తుంది చదువులేని వాళ్లు ఎక్కువగా హ్రస్వరూపాలే పలుకుతారు

ప్రమాణభాషలో సాధారణంగా మూడు అక్షరాలమాటల్లో ధాతువు మధ్య ఉకారం ఇకారంగా మారుతుంది కానీ ఈ మార్పు లేని రూపాలు కూడా ఇక్కడ వాడుకలో కనిపిస్తాయి

అడిగితె / అడుగుతె

కలిస్తె / కలుస్తె

చేదర్థక క్రియల్లో ఈ స్వరమార్పు (అంటే ఉత్త్వం ఇత్వంగా మారడం) లేకపోవడం ఇక్కడ గమనించదగ్గ భాషాలక్షణం

### 3.3.3.4 భావార్థక క్రియలు

ఈ వ్యాకరణ రూపాలను సాధించటంలో ఈ కింద పేర్కొన్న పద్ధతులు ఉన్నాయి

(1) క్రియాధాతువుకు 'అటం / అడం' చేర్చటం

వెల్‌పోష్టం

డిస్కంటిన్యూ చేయ్‌టం

బనాయించడం

(2) క్రియాధాతువుకు 'అకం చేర్చడం

నేర్చకం

చెప్పకం

ఏస్కం

(3) క్రియాధాతువుకు 'ఉడు' చేర్చడం

ఏసుడు

చేసుడు

ఉత్కుడు

ఈ ప్రత్యయం అన్య ప్రాంతాల వాడుకలో ఉన్న 'దంపుడు బియ్యం, పెంపుడు పిల్లి' వంటి మాటల్లో ఉంది (రాధాకృష్ణ 1971:29)

(4) ప్రాచీన భాషారూపాలైన 'ఏసుట, చెప్పుట' వంటివి అక్కడక్కడ వినిపిస్తాయి

పైన 2, 3 లో పేర్కొన్న రూపాలు ఇక్కడ చదువుకున్న వాళ్లభాషలో కూడా వినిపిస్తాయి వీటిని ఇక్కడి తెలుగులో కనిపించే ప్రాంతీయ భాషారూపాల కింద భావించవచ్చు

### 3.3.3.5 తుమర్థకం

ధాతువుకు 'అ' ప్రత్యయం చేర్చడం ద్వారా ఈ క్రియలు ఏర్పడతాయి

చేయు - చేయ
విను - విన

### 3.3.3.6 సామర్థ్యార్థకం

తుమర్థకానికి గల / గల్గు చేర్చి వాడుతారు

అనగల
చెప్పగల/ చెప్పగల్గు
కల్యగల్గు

ఇదే అర్థంలో 'జాలు' చేర్చి వాడటం కూడా అక్కడక్కడ వినిపిస్తుంది

చెప్పజాల్తడు
చేయజాల్తడు

### 3.3.3.7 అప్యర్థకం

క్రియాధాతువుకు 'ఇనా / నా చేర్చడం ద్వారా సాధిస్తారు

| | |
|---|---|
| చేయు | చేషినా / చేష్న |
| చెప్పు | చెప్పినా / చెప్పిన |

### 3.3.3.8 సంభవనీయార్థకం

తుమర్థకానికి 'వచ్చు / ఒచ్చు అనేక్రియ చేర్చి వాడుతాదు

అడుగొచ్చు
ఉండొచ్చు
రావచ్చు
పెట్టొచ్చు

### 3.3.3.9 క్త్వవదర్థకం

ప్రమాణ భాషలో లాగానే క్రియాధాతువుకు ఇన' చేర్చిన రూపాలు ఉన్నాయి

ఒచ్చిన
చెప్పిన

పై రూపాలతో పాటు క్త్వర్థకం మీద 'అటువంటి' చేర్చిన రూపాలు కూడా ఇక్కడ వ్యవహారంలో ఉన్నాయి

ఒచ్చినటువంటి
ఆడుతున్నటువంటి
ఇంతకుముందున్నటువంటి
జాతీయభావాలున్నటువంటి

### 3.3.3.10 తద్ధర్మ విశేషణం

క్రియాధాతువుకు ఏ / ఎ ప్రత్యయాలు చేర్చి పలికే రూపాలు ఉన్నాయి

పొయ్యే వరకు
ఒచ్చేసర్కి

ఈ క్రియా విశేషణానికి 'టి' చేర్చి ఆపై 'అటువంటి' చేర్చి పలికే రూపాలు కూడా కనిపిస్తాయి

మనసులో కలిగేట్వంటి భావాలు
ఉండేటటువంటి విద్యార్థులు

పైన పేర్కొన్న వాటికన్నా ఈ రూపాలు ఇక్కడ బాగా ఎక్కువగా వినిపిస్తాయి

### 3.3.3.11 వర్తమానార్థకం

క్రియాధాతువుకు తు/టు త / ట' ప్రత్యయాలు చేర్చి ఉండు క్రియతో కలిపి ప్రయోగించడం ద్వారా వర్తమానార్థకం సాధిస్తారు

చేస్తున్న / చేస్తన్న

చేస్తున్నమ్ / చేస్తన్నమ్

చేస్తున్నవ్ / చేస్తన్నవ్

చేస్తున్నారు / చేస్తన్నర్

భూతక్రియల్లో లాగానే ఇక్కడ కూడా ప్రథమ పురుష ప్రత్యయం ను లోపించిన రూపాలే ఎక్కువ ఈ వర్తమాన క్రియల ప్రయోగంలో ప్రత్యయగతమైన ఉత్వం

అత్యంగా మారడమూ అది హ్రస్వంగా ఉండటం ఇక్కడ భాషలో ప్రత్యేక లక్షణంగా గుర్తించవచ్చు

## 3.3.4 వ్యతిరేకం

ఈ ప్రాంతంలో వ్యతిరేకార్థక ప్రయోగాలు ఈ కింది విధంగా ఉన్నాయి

**3.3.4.1** వ్యతిరేక ప్రత్యయాలు చేర్చి చెప్పడం

(1) ధాతువుకు 'అ' ప్రత్యయం చేర్చడం ద్వారా తద్ధర్మార్థక వ్యతిరేక రూపం సాధించటం

ఉండ

ఉండదు / ఉండది

ఇయ్య

ఇయ్యడు

ఇయ్యదు / ఇయ్యది

అమహద్వాచక రూపాల్లో రెండు రకాల పురుష ప్రత్యయాలు 'దు / ది' తో కూడిన క్రియా రూపాలు ఇక్కడ అందరిలో వినిపిస్తాయి పురుషప్రత్యయం 'ది' చేర్చి పలకడం ఇక్కడి ప్రాంతీయ లక్షణంగా భావించవచ్చు ప్రమాణ భాషలో ఎప్పుడూ పురుష ప్రత్యయం 'దు' నే చేరుతుంది

(2) క్రియా ధాతువుకు అక ప్రత్యయం చేర్చి ఆ తరవాత మధ్యమ పురుష బోధకాలు చేర్చడం ద్వారా నిశేధార్థక రూపాలు సాధించటం

పిల్వకు

నడ్వకు

పోకండి / పోకుండ్రి

(3) ధాతువుకు 'అక' చేర్చడం ద్వారా వ్యతిరేక క్త్వార్థకం సాధించటం

వినక

ఉండక

చెప్పక

(4) ధాతువుకు 'అక' ప్రత్యయం చేర్చి ఉండు క్రియ యొక్క తుమర్థక రూపం చేర్చటం ద్వారా శత్రర్థక వ్యతిరేక రూపాలు సాధించటం

దున్నకుండ

వినకుంట

భయపడకుంట

'ఉండు' క్రియకు మాత్రం ఈ కింద ఇచ్చిన రెండు పర్యాయరూపాలు వినిపిస్తాయి

లేకుంట

ఉండకుంట

(5) ధాతువుకు అని ప్రత్యయం చేర్చడం ద్వారా వ్యతిరేక క్రియా విశేషణం సాధించటం

రాని

అడుగని / అడగని

చెప్పని

చెయ్యని

తే(వ)ని

మూడక్షరాల క్రియల్లో ధాతుమధ్య ఉకారం అకారంగా మారిన రూపాలూ మారని రూపాలూ ఇక్కడ వ్యవహారంలో ఉన్నాయి ప్రమాణ భాషలో ఈ మార్పు నిత్యంగా జరుగుతుంది ఇక్కడ వాడుకలో ఉన్న రెండు రూపాల పర్యాయోపయోగాన్ని బట్టి ఇది పరిణామదశలో ఉందని, మార్పుచెందని రూపం ప్రాంతీయ లక్షణమని భావించవలసి ఉంటుంది

(6) వ్యతిరేక క్త్వార్థక రూపానికి భావార్థక క్రియ 'పోవుడు' చేర్చడం ద్వారా భావార్థక వ్యతిరేక క్రియలు సాధించడం [20]

పిల్వకపోవుడు

చెప్పకపోవుడు

కల్వక్పోవుడు

(ఏ)నక్పోవుడు

(7) వ్యతిరేక క్త్వార్థక రూపానికి 'ఉండు' క్రియ యొక్క అప్యర్థక రూపాన్ని చేర్చడం ద్వారా వ్యతిరేక అప్యర్థకం సాధించటం

లేకున్న
రాకున్న
చెప్పకున్న
తినకున్న
చేయకున్న
అడక్కున్న

(8) వ్యతిరేక క్త్వార్థక క్రియారూపాలకి 'ఉండు' క్రియ యొక్క సంభవనీయ రూపాన్ని చేర్చి వ్యతిరేక సంభవనీయార్థక రూపాలు సాధించటం

చెప్పకుండొచ్చు
తినకుండొచ్చు
రాకుండొచ్చు

(9) వ్యతిరేక క్త్వార్థక క్రియలకు 'ఉండు' క్రియ యొక్క చేదర్థక రూపం చేర్చడం ద్వారా వ్యతిరేక చేదర్థక రూపాలు సాధించటం

ఉండకుంటె

పిల్వకుంటె

కల్వకుంటె

---

20 భావార్థక క్రియల్లో భిన్న రకాల రూపాలు ప్రయోగంలో ఉన్నా వ్యతిరేకార్థంలో మాత్రం ఈ రూపాలే ఎక్కువ వాడుకలో ఉన్నట్టు తెలుస్తోంది

## 3.3.4.2 వ్యతిరేక క్రియలు చేర్చి చెప్పడం

'వద్దు, లే(దు)' వంటి వ్యతిరేక క్రియలను ఇతర క్రియారూపాలకు చేర్చి వ్యతిరేకార్థాన్ని సాధించటం జరుగుతోంది

### 3.3.4.2.1 వ్యతిరేకార్థక భూతక్రియలు

(1) తుమర్థకానికి 'లేదు' చేర్చి వాడటం [21]

పిల్వలేదు

కల్వలే

చెప్పలే

అడుగలే / అడగలే

(2) క్త్వార్థక క్రియారూపానికి వ్యతిరేక క్రియాపదం 'లే' చేర్చి పలకడం

పిల్చిలే

పిల్చిలేమ్

పిల్చిలేవ్

ఇచ్చిలే(ను)

ఇచ్చిలేమ్

ఇచ్చిలేవ్

ఇచ్చిలేరు

(3) ఈ ప్రాంతంలో వ్యతిరేక సామర్థ్యార్థక క్రియా రూపాలను వ్యతిరేక భూతక్రియలగా వాడటం గమనార్హం

నువ్వు నిన్న రాలేవు నువ్వు నిన్న రాలేదు

అవి మాకు దొర్కలేవు అవి మాకు దొర్కలేదు

---

21 ఇక్కడ చాల మట్టుకు లేదు లోని దు లోపించి పలుకుతారు

ఈ వ్యతిరేక క్రియల ప్రయోగం ఈ ప్రాంతపు తెలుగు భాషలో ఉన్న ప్రత్యేక లక్షణంగా పేర్కొవచ్చు

(4) వ్యతిరేక క్రియ 'లే' కు 'ఉండు' క్రియ యొక్క భూతకాల క్రియారూపం చేర్చి వాడటం.

లేకుంటి

లేకుంటిమి

లేకుంటివి

లేకుంటిరి

లేకున్నది

**3.3.4.2.2 వ్యతిరేకార్థక వర్తమాన క్రియలు :**

(1) తుమర్థక క్రియా రూపాలను వ్యతిరేకక్రియ 'లే' చేర్చి పలకడం

| | |
|---|---|
| ఉత్తమపురుష | వస్తలేను |
| | వస్తలేమ్ |
| మధ్యమపురుష | వస్తలేవు |
| | వస్తలేరు |
| | వస్తలేదు |
| ప్రథమపురుష | వస్తలేదు |
| | వస్తలేరు |
| | వస్త-లేవు |

(2) భావార్థక క్రియలకు వ్యతిరేక క్రియ చేర్చి పలకడం

కల్సుడు లేదు

చెప్పుడు లేదు

తినుడు లేదు

అందడం లేదు

చేయడం లేదు

### 3.3.4.2.3 నిషేధార్థకం

తుమర్థక రూపాలకి వ్యతిరేక క్రియారూపాలు 'వద్దు/ ఒదు/అద్దు' చేర్చి పలకడం[22]

అడొద్దు
ఇయ్యొద్దు
తేవొద్దు / త్యేవొద్దు
అడుగొద్దు

### 3.3.4.2.4 వ్యతిరేక సామర్థ్యార్థకం

తుమర్థక క్రియారూపాలకు వ్యతిరేక క్రియ 'లే' అనుసంధాన్నించి ఆ పై పురుష ప్రత్యయాలు చేర్చి పలకడం

చేయలేడు
ఉండలేడు
చెప్పలేడు
అడుగ-లేరు
నడ్వలేడు

ఇదే అర్థంలో కింది రూపాలు కూడా ఇక్కడ వాడుకలో ఉన్నాయి

చెప్పజాల (ను)
చెయ్యజాలరు

ఇక్కడ వ్యతిరేక క్రియల ప్రయోగంలో ఉర్దూ భాష ప్రభావం బాగా ఉన్నట్టు తెలుస్తోంది పైన (3.3 4 2 1 (2) లో) పేర్కొన్న వ్యతిరేకార్థక క్రియలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టం అవుతుంది ప్రామాణిక తెలుగు భాషలో భూతకాలార్థంలో వ్యతిరేక క్రియలను సాధించటంలో తుమర్థక

22 వ్యతిరేక క్రియ 'కూడదు' చేరిన రూపాలు ఇక్కడ నమోదుకాలేదు బహుశ ఈ రకమైన వ్యతిరేక క్రియలు ఇక్కడ వ్యవహారంలో లేకపోవచ్చు

క్రియారూపాలకు వ్యతిరేక క్రియ 'లేదు' చేర్చివాడుతారు కానీ 'ఇచ్చిలేను, పిల్చిలేను' వంటి భూతకాలిక వ్యతిరేక క్రియారూపాలు ఈ ప్రాంతంలో వినిపించే ప్రత్యేక రూపాలు అని చెప్పవచ్చు నిర్మాణపరంగా ఇవి కూడా సమస్త క్రియారూపాలే కానీ, నిర్మాణక్రమంలో ఈ రూపాలు ప్రామాణిక రూపాలకు భిన్నంగా ఉన్నాయి వీటి సాధనలో భూతకాలార్థాన్ని సూచించే క్త్వార్థక క్రియా రూపానికి 'లే' వ్యతిరేక క్రియను చేర్చి దానికి పురుష బోధకాలను చేర్చడం ద్వారా ఏర్పడుతుంది ఇక్కడ ఈ రకమైన నిర్మాణ ప్రక్రియ ఉర్దూభాష ప్రభావం వల్ల ఏర్పడి ఉంటుందని భావించవచ్చు ఎందువల్లనంటే దీనికి తుల్యమైన వ్యాకరణరూపాలు ఆ భాషలో వినిపిస్తాయి ఉదాహరణకు ఈ కింద పేర్కొన్న ప్రయోగాలను పరిశీలించండి

దియా–నహీ,
అయా –నహీ,

వీటిలో మొదటి భాషాంశం భూతక్రియ, రెండోది 'నహీ' అనేది వ్యతిరేక క్రియ

## 3.4 పదాలు - పదబంధాలు

భాషలో తేడాలు పదజాలంలో ఎక్కువగా కనిపిస్తాయి. ఈ తేడాలు అనేక రకాలుగా ఉండవచ్చు ఒక అర్థాన్ని సూచించటంలో భిన్న ప్రాంతాల్లో భిన్నమైన మాటలు వాడవచ్చు ఒక మాటకి ఒక ప్రాంతంలో ఒక అర్థం ఉంటే మరో ప్రాంతంలో దానికి ఇంకో అర్థం ఉండవచ్చు ఒకేమాట భిన్న ప్రాంతాల్లో రూపుమార్పులతో ఉండవచ్చు ఒక ప్రాంతంలో చారిత్రక సామాజిక కారణాల వల్ల ఏర్పడ్డ పదాలు ఆ ప్రాంతానికే పరిమితం అయి ఉండవచ్చు ఒక ప్రాంతానికి సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న ఇతర భాషల ప్రభావం వల్ల అక్కడి పదాలు ప్రాంతీయ విలక్షణత పొందవచ్చు ఆ విధంగా ఇక్కడ రంగారెడ్డి జిల్లా భాషను పరిశీలించగా పదజాలానికి సంబంధించిన మాండలిక విశేషాలను ఈ కింద వివరించడం జరిగింది

### 3.4.1 హిందూస్తానీ భాషా ప్రభావం

ఈ ప్రాంతం చాలాకాలం వరకు ముస్లిముల పరిపాలనలో ఉంది. కనుక ఇక్కడ తెలుగు భాషమీద ఆ భాషాప్రభావం చాలా ఉంది అటువంటివి కొన్నిటిని ఈ కింద పేర్కొనడం జరిగింది.

**(1) ఆదాన పదాలకు దేశ్య పదాలు, ప్రత్యయాలుగా చేర్చి వాడటం**

క్రియా పదబంధాలు, క్రియావిశేషణాలు సాధించడం ఒక పద్ధతి అటువంటి ప్రయోగాలు ఇక్కడ ఎన్నో ఉన్నాయి

అలాగ్ అవు
కిరాయ్కి ఉండు
ఖరీద్ చేయు
గడ్బడ్ అవు
గల్ల గురువు 'డబ్బుగడించు'
గోల్‌గ = గుండ్రంగా
మస్తుగ = బాగా, చాలా
గిరాకులు = కొనుగోల్‌దార్లు

**(2) ఆదాన పదానికి దేశ్య ప్రత్యయం చేర్చి క్రియాపదాలు సాధించడం**

తలాయించు < తలానా + ఇంచు 'నూనేలో వేయించు'
బనాయించు < బనానా + ఇంచు 'ఎగతాళిచేయు'
ఉడాయించు < ఉడానా + ఇంచు 'పారిపోవు'
చలాయించు < చలానా + ఇంచు 'నడిపించు'

**(3) ఎరువుతెచ్చుకున్న పదాలను మూలభాషలో ఉన్న అర్థాలకు స్వీకృతభాషలో తగిన పదాలతో అనువదించి వాడటం**

ఇప్పుడు అక్కూరలు అనేమాటను తీసుకున్నట్టయితే దానికి ఇక్కడ 'పచ్చగూరలు' అని పర్యాయ పదంగా వాడుక ఉంది ఇది మూలభాషాపదానికి అనువాద పదం అదే విధంగా "మోసంచేయు" అనే అర్థంలో ఇక్కడ 'లోపట చేయు' అని వ్యవహారంలో ఉంది ఇది కూడా పచ్చగూరల్లాగానే మూల భాషా ప్రయోగానికి అనువాదరూపం ఇక్కడ సంపర్కభాష (conact langauage) అయిన ఉర్దూ భాష ప్రభావం వల్ల ఏర్పడిన రూపాలు అనేకం వినిపిస్తుంటాయి

| | | | |
|---|---|---|---|
| పచ్చగూరలు | < | హరే సబ్జీ | 'ఆకుకూరలు' |
| లోపట చేయు | < | అందర్ కర్నా | 'మోసంచేయు' |
| పాయింట్స్ తీయు | < | పాయింట్స్ లేనా (ఆటలో) | 'పాయింట్స్ పొందు,కొట్టు' |
| మంచిగుండు | < | అచ్ఛా | 'బాగుండు' |

(4) ఎరువు భాషా పదాలను అదే అర్థంలో యథాతథంగా వాడుకోడం

| | |
|---|---|
| అచానక్ | 'అనుకోకుండా' |
| గోల్ | 'గుండ్రంగా' |
| చెప్రాసి | 'బంట్రోతు, అటెండర్' |
| జిమ్మేదారి | 'బాధ్యత' |
| తీన్ సవ్ | 'మూడు వందలు' |
| దునియ | 'ప్రపంచం' |
| దివ్వాన | 'రెండణాలు' |
| పరదా | 'తెర' |
| సడక్ | 'రోడ్డు' |
| నౌకర్ | 'పని, పనిమనిషి |

### 3.4.4.2 సంస్కృత పదాలు

ఈ ప్రాంతానికే పరిమితమైన సంస్కృత పదాలు ఎన్నో ఇక్కడ నిత్యవ్యవహారం ఉన్నాయి పెళ్లి అనే మాటకు ఇక్కడ 'లగ్గం' అని అంటారు ఇది సంస్కృతపదమైన 'లగ్నం' యొక్క వికృత రూపం ఒక 'పెండ్లికూతురు, 'పెండ్లికొడుకు' అనే అర్థాల్లో తప్ప చాలా సందర్భాల్లో 'లగ్గం అని ప్రయోగిస్తారు

| | |
|---|---|
| లగ్గం | పెళ్లి |
| లగ్గ పత్రిక | పెళ్లి పత్రిక' |

ఇక్కడ కనిపించే మరికొన్ని మాటలు

పాషం / పాషెం 'పాయసం'
బాసాన్లు / బ్యాసాండ్లు / బాసన్లు <'వంటసామగ్రి'
సైసు (అగు అనే అర్థంలో వాడుతారు)
సవితి / సమితి = 'తోడిపెళ్ళాం'
సోపతి 'తోడు; సంబంధం' (మనుషుల విషయంలో)

## 3.5 సాహిత్య ప్రయోగాలు

ఇక్కడ రోజూ మాట్లాడే కొన్ని మాటలకు సాహిత్యప్రయోగాలు ఉన్నాయి. అటువంటివి కొన్ని ఈ కింద ఉదహరించటం జరిగింది

ఇంగలము 'నిప్పు'

*వంగడపు వెదురుఁ గోవపు టింగలమున*
*నేర్చి కనిన యీనిరి'*

(పాండు 5 ఆ)

2 అంబలి 'పిండి', = నూకలు చేర్చి అనుకుగా వండినది, అంబళకం

*'తెలినులి వెచ్చ యోగిరము దీయని చేరులు దిమ్మనంబులున్,*
*బలుచని యంబళుల్ బెఱకు బాలెడు నీళ్ళు రసావళుల్*
*ఫలంబులును సుగంధశీతల జలమున్ వడపిందెలు నీరు చల్లయున్*
*వెలయగబెట్టు భోజనము వేసవి చందన చర్చమున్నుగన్'*

(ఆము 1 ఆ)

3 ఉఱుకు (ఉర్కు) 'పరుగెత్తు, పారు'

*'ఆరెకులు చూచిరేని మహాప్రమాద మీ విలాసిని*
*విడిచి నీ వెచటి కయిన వేగనుఱుకుము కాదేని*
*విశ్వసించి, పూని నా యుపదేశించు బుద్ధి వినుము'*

(హరిశ్చ 4 107 అం ఖా 3 86)

4 ఏరాలు 'యాత, తోడికోడలు'

1 *'జాగవై మేరమీరక సవత్నుల గూడి వెలువుని కన్నునన్నుల మెలంగి మన్నించి యత్తమామల బావమరదుల నేరాండ్ర కనుకూల వృత్తి దిరిగిది '*

(శకుం 3 190 )

2 *మగువ యేరాలికి మనలె గర్వంబు*

(పండితా మహిమ ప్రకరణం 287 పొ 9 వం అం భా 2 113)

5 ఏడ 'ఎక్కడ

*'వెఱువకుమో కుమార పదివేల విధంబుల్సైన నిన్ను నే మఱవ మతోడకుం జనుట మాని సుఖంబున దక్షవాటికిన్ దుఱగలిగొన్న సమ్మదముతో గమనింపుము*

(భీమ 2 155.)

## 3.6 ముగింపు

రంగారెడ్డి జిల్లా భాషావ్యవహారాన్ని పరిశీలించిన అనంతరం గమనించిన విషయాలను ఈ కింద సంక్షిప్తంగా పొందుపరచడమైంది

1 ఇక్కడ విద్యావంతుల భాషలో కూడా చాలామటుకు ఆధునిక ప్రమాణభాషా లక్షణాలూ, ప్రాంతీయ భాషా లక్షణాలూ పర్యాయోపయోగంలో ఉన్నాయి అంటే, ఇక్కడ ప్రమాణభాషను అనుసరించే విషయంలో ఈ ప్రాంతం ఇంకా పరిణామ దశలోనే ఉంది అని భావించవచ్చు అక్షరాస్యత పెరిగి ప్రజల్లో వ్యవహార సామర్థ్యం పెరిగినప్పుడు ఇక్కడ తెలుగుభాషలో ప్రామాణిక భాషా రూపాలు ఇంకా ఎక్కువ ప్రచారంలోకి రాగలవు

2 ఇక్కడ భాషమీద ఉర్దూ భాష ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది పరిపాలన సంబంధమైన పదాలేకాక నిత్యవ్యవహారంలో వాడే అనేక మాటల్లో ఈ భాషా

ప్రభావం భిన్న రకాలుగా ఉంది ఈ ప్రభావం సామాన్య పధాల్లోనే కాక (simple words) భాషా నిర్మాణక్రమంలో కూడా కనిపిస్తుంది

3 తెలుగుభాషలో చాలా సంస్కృత పదాలు కలిసిపోయాయి కానీ ఈ ప్రాంతానికే పరిమితమైన సంస్కృత పదాలు ఇక్కడ నిత్యవ్యవహారంలో ఉన్నాయి

4. ఈ ప్రాంతంలో నేడు వాడుకలో ఉన్న ఎన్నోమాటలకు సాహిత్య ప్రయోగాలు కూడా ఉన్నాయి

5. కొన్ని ప్రాచీన వ్యాకరణాంశాలు ఇంకా ఇక్కడ వాడుకలో మిగిలి ఉన్నాయి

# 4. ప్రాంతీయ లక్షణాలు

ఆధునిక ప్రమాణ భాషకు భిన్నంగా ఇక్కడ కనిపించిన భాషా లక్షణాలను ఈ కింద ఇవ్వడం జరిగింది

1. ఇక్కడ తెలుగులో శ వర్ణం ష వర్ణంతో కలిసిపోయింది-
2. నిరక్షరాస్యుల భాషలో అప్పుడు ఇప్పుడు, అట్ల ఇట్ల అనే మాటల ముందు గ కారం చేరుతుంది

   గప్పుడు
   గట్ల

3. నిరక్షరాస్యుల భాషావ్యవహారంలో అటువంటి, ఇటువంటి అనే మాటల్లో ట కార సకార పర్యాయరూపత కనిపిస్తుంది

   అటువంటి / అసుమంటి
   ఇటువంటి / ఇసుమంటి

4. 'లక్కపిడతలు అనే మాటను లక్కపిడసలు అని పలికిన సందర్భంలో ఇక్కడ సకార తకార పర్యాయరూపత కనిపించింది ఇటువంటి ధ్వని రూపాంతరత కన్నడ భాషలో పదాదిన ఉన్నట్టు నమోదైంది. ఉదా తోగ/సోగ దీన్నిబట్టి మూల దక్షిణ భాషల్లో ఉన్న ఈ మార్పు ఈ మాండలికంలో ఇంకా నిలిచిఉంది అని భావించవలసి ఉంటుంది.
5. బహువచన రూపాల్లో కనిపించే రకార లకారాల స్థానమార్పిడి నిరక్షరాస్యుల్లో కనిపించే ప్రాంతీయ ప్రత్యేక లక్షణాల్లో ఒకటి.

   గొర్లు
   చెర్లు

6. ఆధునిక తెలుగుభాషలో ఇవి, అవి అనే మాటలు విభక్తి ప్రత్యయాల ముందు వీటి-వాటి-లాగా ఉంటాయి కానీ ఇక్కడ భాషలో కింద పేర్కొన్న రూపాలు కూడా పర్యాయ రూపాలుగా వినిపిస్తాయి

అవిట్కి
ఇవిట్కి

7. ఉర్దూ భాష ప్రభావం వల్ల ఇక్కడ 'కూడా' అనే అర్థంలా -భీ అనే ఉర్దూమాటని నామపదానికి చేర్చి వాడుతారు

మేం-భీ
నాక్-బీ

8. దగ్గర/వద్ద అనే అర్థంలో మనుష్యవాచకాలపై తాన/తాట చేర్చి, జడవాచకాలపై 'కాడ' చేర్చి వ్యవహరించడం ఇక్కడ ప్రాంతీయ భాషాలక్షణం కానీ ఒక దగ్గర ఒక చోట అనే అర్థంలో ఒకతాన, ఒకతాట అని కూడా వాడుతారు

9. 'డు' వర్ణాంతపు నామపదాల్లో 'కి' ప్రత్యయానికి ముందు ని' చేరుతుంది ఇదే మార్పు భావార్థక క్రియలు కారణార్థకాలుగా మారినప్పుడు కూడా కనిపిస్తుంది

వాడు + కి > వానికి
చేయడం + కి > చేయనికి

10. ద్వితీయా విభక్తిలో 'ని కి బదులు 'కి' చేర్చివాడడం ఇక్కడ కొందరి భాషలో కనిపిస్తుంది ఇది ఉర్దూ ప్రభావం వల్ల ఏర్పడిన మార్పుకావచ్చు ఉర్దూ భాషా ప్రభావం ఉన్న ఇతరప్రాంతాల్లో కూడా ఈ మార్పు కనిపిస్తుంది *[23]

11. సప్తమీ విభక్తి ప్రత్యయంగా 'ల, లోపట', ప్రత్యయాలు కూడా వాడుకలో ఉన్నాయి

---

23 శ్రీకాకుళం-అనంతపురం మాండలికాలు-ఒక చిన్న పరిశీలన తెలుగు మాండలికాలు-అనంతపురం జిల్లా 1984 Pg 42-43 తెలుగు అకాడమి ప్రచురణ

12. పంచమీ విభక్తి ప్రత్యయంగా ప్రాచీన రూపమైన 'నుండి', ఇక్కడ వ్యవహారంలో ఉంది

13. సంబంధార్థకంలో 'తోని తోటి' ప్రత్యయాలు, నిమిత్తార్థంలో 'కొరకు' ప్రత్యయం అవధ్యర్థకంలో దాంక/దంక,' వాడుకలో ఉన్నాయి

14. నిరక్షరాస్యుల భాషలో పంచమీ విభక్తిలో కాల, స్థలార్థం సూచించటంలో నుండి / నుంచి బదులు, కెల్లి' అనే నామప్రత్యయం కూడా వాడుకలో ఉంది

ఆడికెల్లి
అప్పటికెల్లి

15. అవ్యయీభావ పదబంధ ప్రయోగాల్లో 'లెక్క, ఓలె / ఒల్లె' ప్రత్యయాలు చేర్చి పలకడం నిరక్షరాస్యుల్లో ఎక్కువగా కనిపించే ప్రాంతీయ లక్షణం

ఇప్పటోల్లె
మా మన్కరాలోల్లె
దాన్లెక్క లేదు
అప్పటి లెక్క జమాన లేదు ఇప్పుడు

16. స్త్రీవాచక శబ్దమైన 'ఆమె' ఇక్కడ గౌరవవాచక రూపంగా వాడుతారు

17. సంఖ్యాపదాల్లో 'రెండు వందలు, మూడు వందలు, నాలుగు వందలు సూచించటానికి ఇన్నూరు, మున్నూరు నన్నూరు అని 'వంద' కన్నా 'నూరు అనే మాటనూ ఇక్కడ ఎక్కువగా వాడుతారు

18. ప్రార్థనాద్యర్థక రూపాల్లో 'పిలువు, కలువు, నడువు' క్రియల్లో ఉన్న 'వు'కారం లోపించి దానిముందున్న స్వరం దీర్ఘమవుతుంది ఈ క్రియారూపాల్లోనే ప్రామాణిక భాషకు భిన్నంగా ఇక్కడ ధాత్వాంతపు దీర్ఘాచ్చు తరవాత అండి, అండ్రి' ప్రత్యయాలు చేరుతాయి తరవాత ఈ క్రియల్లో రేఫతో కూడిన ప్రాచీన ప్రత్యయరూపాలు 'అండ్రి, అరి ఇక్కడ వ్యవహారంలో ఉన్నాయి

19. ఉభయ ప్రార్థనార్థకంలో ప్రమాణ భాషారూపాలే ఎక్కువగా వాడుకలో ఉన్నా

సుందరయ్య గ్రంథాలయ
A C No. 90469

క్రియాధాతువుకు 'తాం/తం' చేర్చి పలకడం అక్కడక్కడ వినిపిస్తుంది

20. నిశ్చయార్థక క్రియల్లో ఇక్కడ చదువుకున్న వాళ్ళ భాషలో కూడా 'అతి' చేరిన రూపాలకే ఎక్కువ వాడుక ఉంది

21. శత్రర్థక క్రియల సాధనలో క్రియాధాతువుకు కుంట/కుంటా చేర్చి వ్యవహరించడం ఇక్కడ విద్యావంతుల భాషలో కూడా వినిపించే ప్రాంతీయ లక్షణం

22. చేదర్థకక్రియల్లో ప్రామాణిక భాషకు భిన్నంగా చదువుకున్న వాళ్ల భాషా వ్యవహారంలో మూడక్షరాల క్రియల్లో ధాతువు మధ్య ఉత్వం ఇత్వంగా మారని రూపాలు కూడా ఇక్కడ వినిపిస్తాయి

23. భావార్థకాలను సాధించటంలో ప్రమాణభాషలో ఉన్న అడం/అటం ప్రత్యయంతో పాటు క్రియలకు 'అకం, ఉడు' లు చేర్చి ప్రయోగించటం ఇక్కడ భాషలో ఉంది

24. ప్రమాణభాషలో వ్యతిరేకార్థక క్రియల్లో మూదక్షరాల క్రియల్లో ధాతువు మధ్య ఉకారం అకారంగా మారుతుంది ఈమార్పు నిత్యంగా జరుగుతుంది కాని, ఇక్కడ భాషలో ఈ మార్పు పొందిన రూపాలు పొందని రూపాలు రెండూ వినిపిస్తాయి మార్పుపొందని రూపాలు ప్రాంతీయమని ఈ మార్పు ఇక్కడ ఇంకా పరిణామ దశలో ఉందని భావించవచ్చు

25. వ్యతిరేకార్థంలో భూతక్రియల ప్రయోగంలో ఉర్దూభాష ప్రభావం ఉన్న రూపాలు ఇక్కడ వాడుకలో ఉన్నాయి 'ఇచ్చిలేను, పిల్చిలేను' వంటి రూపాలు దీనికి ఉదాహరణలు వివరాలకు చూ. వ్యతిరేకం 3 34

26. ఎదన్నా ఒక విషయాన్ని కథనంగా చెప్పినప్పుడు వాక్యాల చివర 'అన్నట్టు, అన్నమాట' చేరుస్తారు

(అ) ట్వాల్ మెంబర్స్ సార్ ప్లేయర్స్ అన్నట్టు

(ఆ) కొత్త కుండలల్ల దీస్కపోతర్ అన్నట్టు

(ఇ) వీలెక్కువ ఎంజాయ్ చేస్తర్ అన్నాట

27. వాక్యంలో 'కనుక' అనే అర్థంలో 'గిట్ల' అనే మాటను వాడటం ఇక్కడ భాషలో వినిపిస్తుంది

(అ) వాళ్లకు దెబ్బల్ గిట్ల తాక్తె

(ఆ) (నువ్వు) బోనస్ గిట్ల జేసె

# 5. వ్యవహార ఖండికలు

## వ్యవహర్త-1

| | | | |
|---|---|---|---|
| కేంద్రం | : పర్గి | విద్య | : చదువులేదు |
| వృత్తి | : వ్యవసాయ కూలి | కులం | : తెలగ |
| వయస్సు | 30 సం | లింగం | : పురుషుడు |

బాగోతాలాడుతుంటమ్ మేము మేమ్ నేరుస్తమ్ పంతుల్‌దెగ్గెర అయ్న రోజూ చెప్తడన్నట్టు యెవర్ యెవర్ యే పాత్రలు అని అవి యేర్పాట్ చేస్తడు ఈ మన్షి యీ యేషం బరిస్తడు అనేట్ది ఆయ్న నిర్ణయించి యెవర్ది వాల్లకి ఇస్తడన్నట్టు రోజు చెప్తడన్నట్టు ఇగ "ఈ చెయ్ ఇట్ల జూపియాలె కాలిట్ల జూపియాలె అని సూపిస్తడన్నీ అటన్‌బట్టి ఉంటది - యెన్ని యేషాలుంటె అంతమంది అవ్స్రాం అన్నట్టు ఒక పదిహేన్మందుంటర్ దాంట్ల ఇగ రోజ్ నేర్పుతాడాయ్న రొన్నెల్లు, మూన్నెల్లు ఇగ ఎంత పన్నిండు గంట్లదాంక ఒంటిగంట దాంక, ఇగ నిద్రొంచ్చిన్‌దాంక నేర్పుకుంటర్ అన్నట్టు ఇగ నేర్చుకోని ఇగ మొత్తమ్ కంప్లీట్ అయ్నంక ఒకనాడు ఆడాలన్‌తల్చుకోని ఇగ అడ్డ ఏస్తరన్నట్టు అడ్డ అంటే గుంజలు పాతాలె సుట్టూ సుట్టు గుంజలు పాతి నడుమ దూలాలేస్తరన్నట్టు దూలాలేశి దాన్మీద శెక్కలేస్తరన్నట్టు ఆ చెక్కల మీద ముందల పరదా యేస్తరోటి మల్ల మద్దెలో పర్దా యెన్క ఆడెటోల్లు ముందలాడ్తె యెన్క నిల్‌బడ్తరన్నట్టు ఇగ కొంతమంది యెన్క మొత్తమ్ పాడ్తరు ముందల ఒక యేషం కట్న మన్షి అడ్తె యెన్క యీల్లు పాడ్తరన్నట్టు (stage) ఆరోజు తయార్ చేస్తమ్ ఉదెయెమ్ చేస్తము, సాయింత్రమ్ ఆడ్తము

రాతిరంత అడ్తమ్ రాతిరంత ఆడ్కుంటమ్ ఇగ మూ(డోజులు ఇవరంగ ఉంటదాట మూడురోజులకు బారతమన్నట్టు అది మూడు రోజులుంటె దాన్కి కనీసం ముప్పై మందుంటరు ఒక రోజు అవిన్‌తర్వాత మల్లరోజు ఉత్తిగుందన్నట్టు. ర(త్ర తీస్కోవాలె రా(త్రంత మేల్కొంటరు. మల్ల తెల్లా(రోజు మల్లాడ్తరన్నట్టు అట్ల ఆ(రోజులైతది ఆ ఆటాడనికి

ఆడినమ్ అంటె అది చింతల బజన అది అంటె అది స్టేజి కాదు గోల్ల పందిరేస్తరు మద్దెలో ఒకటి గుంజ పాత్తరు దాన్కి అన్ని కట్టెల్ కట్టాలె కట్టి గోల్ల జేస్తరు దాన్ని పందిర్‌లాగ చేసి దాన్‌సుట్టు ఉరుకులాడ్తరన్నట్టు ఉరుక్కుంట ఆడ్తరు ఒక్కోటి. మొత్తమ్ అయ్‌పోయిన్‌దాంక అదొక్కటే ఇగ పాడుడే ఇగ పాడుకుంటనే తిరుగతరు గోల్ల తిరుగుతరు గోల్ తిరుక్కుంట చెప్‌కుంట పోవాలన్నట్టు ఒకొక్క మన్ని యెవర్ పాట వస్తదే వాలు పోవాలె అప్పుడు అది ఉంటది కదా సిరియల్ నుంచి ఇగ కొనదాంక ఇగ యెవ్వోని పాట యెప్పుడొస్తది అన్ని గుర్తు వాల్లకు ఎందుకంటె మూన్నాలుగునెల్లు నేర్స్‌తరు గదా యీపాటైన్ తర్వాత ఇంకొకర్ది ఉంటది అని వాల్లకు తెల్సు యీపాటై పోయిన్నాడు ఇంకొకటి యేషంది పాట ఉంటదన్కే ఆ మన్ని ఉర్కుతొస్తను ఇగ ఆ( ఇక్కడ కూర్సేనుంటర్ వాల్లు కూర్సేనుంటె ఆ పాట అయ్‌పోయిన్నాడు ఆ మన్ని లేశొచ్చి అయ్యు పాడ్తడన్నట్టు మంది గోల్లుంటరు వాల్లు రొండుంటరు వాల్ల కాలమొచ్చినప్పుడాల్లకొకసారి పంతులు విజిలిచ్చి లేప్తడు వాల్లని లేపిచ్చి ఎగిర్‌పిస్తడు కొంతసేపు మల్ల కూర్చుండపెడ్తడు ఇగ ఎవర్ కైతే ఉంటదే వాలొచ్చి చెప్తరన్నట్టు

పండగలప్పుడు ఉత్తిగ ఆడ్‌కుంటర్ సార్ పండ్గల్ రోజులొస్తయ్ గదా ఇగ ఉగాదికని ఇగ ఉగాద్కే ఎక్కువాడ్కుంటరు అప్పుడు పన్లు లేకుంటయ్

# వ్యవహర్త–2

| | | | |
|---|---|---|---|
| కేంద్రం | : ఇబ్రహింపట్నం | విద్య | : బి ఎ , బి ఎడ్ |
| వృత్తి | టీచర్ | కులం | : బలిజ |
| వయస్సు | 45 సం | లింగం | : పురుషుడు |

ఇది ప్రత్తి సంవ్చ్రం యేందంటె మన ఆచారంగ ఒస్తుందన్మాట ఇదేంటి దేవతకు మనం బలిచ్చినట్టైతె యేదేకటి మనకి మేల్‌జరుగుతుందనే ఉద్దేషమ్‌తోటి జరుగుతుంటయ్ అయ్‌తె ఈ బోనాలకు మనకు ఇంక ఎక్కువ సమ్మందాలుంటయ్ ఎందుకంటె మేమ్ కుండల్ సప్లై చేస్తము దాన్కి సమాన్నెంగ యేందంటె బోనాల్ దీయ్‌డాన్కి డేట్ నిర్నెయించేద్‌గూడ ఈ కుమ్మర్ వాళ్లే అన్మాట యెప్పుడ్ జెయ్యాలె అనేటటువంటి డేట్ గూడ ఎందుకంటె పిల్లక్ కన్‌వీనెంట్ ఉంటెనే గదా కుండ జేసిస్తరు ఆ కుండల్లనే బోనాల్ దియాల్ అనేట్వంటిది ఒక ఆచారం అయ్‌తె బోనాల్ దీస్తె మాముల్గ ఈ దసరా దీపావలి - యీ పండగల కంటె పిల్లెక్వ ఎంజాయ్ జేస్తరన్మాట అపుడు వాల్లు తల్లిదండ్రి పొయ్ పిల్లల్ని తీస్కొస్తరు చుట్టాలకు పొయ్ చెప్పుకొచ్చుకుంటరు ఇగ మాముల్గ కోల్లను పెంచుతారు అదేగాకుండ గొర్రెలను దీస్కపోతరు దీస్కపోయిన్ తర్వాత గుడి దెగిరకి బలిచ్చేస్తరన్కోండి ఇచ్చి, మామూల్గ డ్రింక్సు బాగ పెద్దగ ఎంజాయ్ జేస్తర్ అన్మాట అంతేగాకుండ పీటివల్ల ఇంకోటి నష్టం ఏం జరుగుతుందంటె మనకు కొట్లాటలు గూడ జరగడాన్కి ఎక్కువ్ అవ్‌కాషాలుంటాయ్ బాగా తాగుతర్ గదా తాగిన్ తర్వాత వాల్లకి ఇగ యేముండదు

ముక్కెంగ ఎందుక్ జరుగుతయ్ అంటె ఒక వేల బోనాలు తీయకపోతె మనకేదో హాని జరుగుతుంది అనేట్వంటి ఉద్దేషం అన్‌మాట వాల్లకు దాని గురించి వేరే యిగ అసలేమ్టి? ఇది ఎందుక్ చేస్తున్నరు? మనపెద్దల్నడుగుతె

వాళ్లే జెప్పతేరు అదే మాముల్గ నేములు అట్ల చేస్తుంటరు

`దీపావల్‌కంటె జెన్‌రల్‌గ ఎజ్యుకేటెడ్స్ అయ్‌తె లక్ష్మి పూజల్ జేస్తర్ మన ఇండ్లల్ల నేముల్ జేస్తరు యీ నేములు యెట్లొచ్చినయ్? ఎందుక్ జేస్తున్నరు అని మనమ్ అడిగినట్లైతె దానిక్కూడ కరెక్ట్ నిర్వచనమ్ ఏమ్ జెప్పలేరు అంటే యేందంటె మనం జేస్తున్నమ్, నువ్ అడగొద్దు అంతే

కొత్త కుండలల్ల దీస్కవేతర్ అన్నట్టు అంటె యేంటి ఫస్టు ఒస్తరు అయ్‌తె ఉంకోటి - ఎప్పుడూ మాకు ఆసామ్లు అనంటారన్నట్టు ఏంటంటె "మేం ఎవ్రీ యియర్ పంటల్ పండిస్తర్ గదా పండక్కింక వెడ్లు పెడ్తము మేము పైసలు ఈయము" అన్ జెప్పి ఇట్ల 'మాక్కుండల్ మీరివాల, మీకేమో సరిపావ్-వడ్లే లేదా జొన్నలు ఏదైనగాని పంట మేమ్ మీక్కొంతిస్తము అన్‌జెప్పి ఉందన్‌మాట అయ్‌తె ఒకొక్క ఇంటికి కొన్ని ఇల్లుంటయ్ ఒక కుమ్మరైనకు కొన్ని యిండ్లు వేరే యిండ్లుంటయ్ అన్‌మాట పంచుకుంటరు ఆపాల్లు పంచుకున్న తరవాత ఆ ఇంటోల్లు యితన్ దెగ్గెర్నే ఒచ్చి తీస్కపోవాలె వేరోల్ల దెగ్గెర్న తీస్కపోడాన్కి ఏల్లేదు అట్లాంటి కట్టడుంటదన్మాట తర్వాత యీ పండగల్‌కేంజేస్తరు మల్లి, ఇప్పుడు ఉగాదిగ్గానీవండి, బోనాలగ్గానీవండి, సంక్రాంతిక్కుండల్ తీస్కపోతరు అపుడు మాత్రం వీటికి సెపరేట్ పైసలిస్తారు సంక్రాంతిగైతె జెనెరల్‌గ అపుడు పంటలెక్కువుంటాయ్ గాబట్టి ఏం జేస్తరు దాన్యాల్ వెడ్తరన్మాట ఏంటి జొన్నలు రాగులు, సద్దలు ఇట్లాంటివన్ని వెట్టేస్తరు ఇగ బోనాలకు తప్పకుండ అయ్‌తె అపుడు ఆటాన రూపాయ్ ఉండె కుండ తీస్కపొయ్నగాని అపుడు ఎక్వ పైసలు తీస్కుంటావి అని వాల్లుగూడ ఎక్వ ఇచ్చిపోతరన్మాట

ఆ బోనాలకు ఏంటిది మాముల్గ ఒక కుండ తీస్కవేతరు దాన్‌తర్వాత ఒకటి చిన్న గురిగి అంటాము, అది తీస్కపోతరు తర్వాత గండలి అంటము గదా అది దీపాంతల్ అంటారు, అవి తీస్కపోతారు రెండవి ఇదొక్కటి తీస్కపోతరు తీస్కపొయ్ అందులోపల బియ్యంబోసి వొండుతార్ అన్‌మాట బావినుండి గానివ్వండి లేద నల్లలో నుండి గానివ్వండి తెచ్చి ఆ నీల్లు కొత్త కుండలో

వేసి ఇదొండి తీస్కవేతారు పుజ్జేసిన్ తర్వాత అక్కడ గుల్లోపల యేమ్ చేస్తారంటె ఆ దేవతుంటది గదా ఆమెకి నైవేద్దం సమర్పించటాన్కి కొద్దిగంత తీస్కుంటరు అందులోనుండి తీస్కున్న తర్వాత మిగతా అన్నం తీస్కొచ్చి పీల్లు ఎవరైతే బోనాల్ తీస్కపోయిన్రో వాల్లు ఇంటికి తెచ్కోని అందరు ప్రసాదంలాగ తింటమ్ అన్మాట

## వ్యవహర్త – 3

| | | | | | |
|---|---|---|---|---|---|
| కేంద్రం | : | మేడ్చల్ | విద్య | | చదువులేదు |
| వృత్తి | : | గృహిణి | కులం | : | కురుమ |
| వయస్సు | : | 60 సం | లింగం | : | స్త్రీ |

ఉన్ని గొర్ల మీద కత్తరిస్తం కత్తరిచ్చుకొచ్చి ఇట్ల యేక్తం దాన్నార యేకి ఇట్ల ఒడుకుతం చేసి ఇట్ల దీస్తం తీసి మొగోల్లు ఇగ ఇట్ల అడ్డపాక (అంటె) సాలోల్లు శిరె నేస్నట్టుగ గొట్టం ఏస్కుంట నేస్కుంట, దాన్కి చింతగింజల్ గొట్టి, నారబోసి, దంచి, తెల్లగ చేసి, అంబల్‌గాశి, దాన్కి వెట్టి మూడు మాట్లు ఇట్ల కుంచుంటద్దాన్కి సన్నగ ఆ కుంచతోని ఇట్ల మూడుమాట్లు ఇద్దరిద్దర్ పట్టి గుంజి పోగు నునుపు జేశి, అంబల్ వద్దది ఇగ దాన్మీద బండెడ్ కట్టెల్ ఇట్ల మొగైన నేస్తడ్ బిడ్డ మేమ్ గొంగల్ జేస్కున్నం ఉన్ని జేస్తె వారాన్కోటో రొండో ఒడుక్కుందుము అప్పుడు అగ్గువ్ జమానుండె నాయ్న ఇగ పొటేల్ ఒకతీరు ఇప్పుడేమో ఆ కాలం లేదు ఇప్పుడండ్లేం గిట్టుతలేదు నేశినేన్కి యాబై పోతన్నయ్ వెడ్కిన్ దాన్కి యాబై పోతన్నయ్ నడ్మేడ్ కింద యాబై పోతన్నయ్ మనకేం గిట్టుతది? యీయాడ్నన్న యిగ యిప్పుడు శేర్వాన్లు గిరాన్లు అయ్‌తయ్ సూడు అట్ల ఉన్ని దుబ్బోల్లు ఒచ్చి కొన్కపోతరు పదిరూపాయ్‌లు, పన్నెండు రూపాయ్‌లు ఆడ ఉన్న తీరుగ కొన్కపోయి అక్కడ శంకర్‌పల్లికి కొంచపోతరు కొంచపోయ్ అమ్ముకుంటరు అంటె నాతాన వేడికింది

యాన్నన్న (<యడానన్న) బెయ్‌పిచ్‌కొస్త్రడు గాలికతీరు బతక్కుతీర్ అయ్‌స్ది ఎడ్డే బిడ్డే ఇప్పుటోల్లె పన్లేమ్ దొర్కలేదు యేమ్ కాయిల్ కాశినయ్ వారిఖువ్వనేద్దొర్కలేదు బువ్వ మక్క తయ్దె బెట్టి దిన్నమ్ చింతకాయ్ పుల్పు వే అయ్యి ఎంత జెప్పిన ఇంటవ్ యింత వారిమెత్కనేది మూన్నెల్ల దాంక నాకొడ్కు కడ్పుల ఉండంగ నాక్ మెత్కనేది దొర్కలే యాడ్నైన కెష్టం జెస్కాన్ బత్కినమ్ నెప్పులెర్గలే రోగాల్ ఎర్గలే యీ సూదులెర్గలే ఇగ శెండూరం కర్పూరం మొదల్కెల్లి పోరలకు దంచి పోశి బత్కినమ్ యిప్పుడు జూస్తున్న కండ్లతోని

ఇంత్తున్నయ్ (బూములు) సంపాన్పుకున్న సంపాన్పుకున్న గాని ఇక్కడ లేవు అక్కడ దూరాన యీ శెరువునీల్లు అక్కడ పోవు కిష్టిపురం దిక్కున్నయ్ వెడ్లు పండేతందుకు నీల్లందయ్ శెరువెన్కనేమో వొంజరోల్లయ్, కాపోల్లయ్ ఉన్నయ్ పైసగలోల్లు గొనుకున్నోల్లకున్నయ్ యిగ పైసగలగలేదు శెరువెన్క కొనలేదు మాతాన సంపాయించిందేమ్ లేదు అప్పాడెడ్డి కాలమ్‌లొ యెవడ్ సంపాంచిండు? పైస పుట్టినాది? అదే గొంగల్ల మీదే పాల్ల్ దక్కువ్ రొండు బేడ్‌దక్కువ్ రొండు ఇట్లప్పుడ్ గొంగల్లు అల్లు అమ్ముకున్నరు పద్‌చేర్ల గ్రాసమొచ్చింది తిన్ బత్కిండ్రు అ కాలమ్‌ల గట్ల నడ్చింది ఇప్పుడ్ కాలమ్ గిట్లొచ్చింది ఇంతకెష్టం చేస్కొని సచ్చెదాంక రెక్కలాడించేది పని ఉన్నది మాది ఉన్నోల్లు పక్కపక్కక్ లీల్లు పోస్కుంటున్నరు ఉన్నయ్ అందర్ ఒక్తీర్గ లేరు దినియల గొర్లూ ఉన్నయ్ మ్యాకలూ ఉన్నయ్, జివ్‌రాశున్నయ్ నా కుండె మన్షిక్ పద్యేన్ గొర్లు ఆనాడే అమ్ముకున్నరు

అప్పటి కాలాన అగ్గువైన్ది పెల్లి ఒక్కనాడై పోతుంది మా కాలమ్ల ఎన్మిద్దినాల పెండ్లుండె అప్పుడు గట్ల జర్గింది ఇప్పుడేంది పిల్లోడు పిల్లగానోల్లు మాట్లాడ్కొని, చూస్తుండెటాల్కు పిల్లగాడు పిల్లనెత్కోన్ పాయె యీడ సొక్లేదు, అడ సొక్లేదు అయ్‌పెయ్‌స్ది మొగుడ్‌పెల్లామ్ అయ్‌రి ఇప్పుడ్ కాలమ్ ఇట్ల జరుగ్తుంది యీ పెద్ద మన్‌షేమో మీసాలొచ్చె నేనున్నుంటి మా మన్కరాలోల్లె అప్పటికాలము పదేల్లు యిర్వెయేల్లు అయ్‌నంక మొగడ్ పెండ్లామ్ సోపతి ఇప్పుటోల్లెనా అప్పట్ కాలమ్‌ల అట్ల జరిగింది

# వ్యవహర్త-4

| | | | |
|---|---|---|---|
| కేంద్రం | · మేడ్చల్ | విద్య | · ఇంటర్ |
| వృత్తి | : ఆటగాడు | కులం | : ఎస్ సి |
| వయస్సు | · 17 సం. | లింగం | · పురుషుడు |

నేన్ త్రీయార్స్ అయితంది ఆడబట్టి అదే ఒక నేష్నల్ ఆడ్నం జూనియర్ నేష్నల్ ఫస్టు డిస్టిక్ సెలక్షన్ గురించి ఇక్కడ మేడ్చల్ రైల్వే స్టేషన్నుంచి ఎల్లి పాయి అక్కడ డిస్ట్రిక్ట్ సెలెక్షన్ అయ్ని సెలక్షన్ అయినంక ఇంటర్ డిస్ట్రిక్ట్ చాంపియన్‌శిప్ కొట్ని అక్కడ సెలక్షన్ చేసింద్రు నేష్నల్ తీస్కపోనికి ఎల్ బి స్టేడిమ్‌కు తీస్కెల్లి కోచింగ్ కాంప్పెట్టేరు పదిహేన్‌రోజులు అక్కడ కోచింగ్లో కూడా మల్లి సెలెక్ట్ అయ్యను తర్వాత నేష్నల్ తీస్కెల్లిన్రు విదర్భ తీస్కెల్లిన్రు విదర్భ అసోసేషన్ వాల్లు కండక్ట్ చేసుండె అక్కడ తీస్కపాయ్ ఆడించిన్రు అక్కడాడించ్‌సర్కి తార్డ్ ప్రైజ్ కొట్నమ్ ఫస్ట్ మేమాడ్నం బీహార్తోటి మల్ల లాస్ట్‌కూడా దాన్తోటె ఆడినం సెమీఫైనల్లో ఓడిపాయినం టమిల్నాడ్తోటి టమిల్నాడు చాలా టఫ్ఫు టీమ్ అన్నట్టు ఆ టీమ్‌తోటి ఓడ్‌పొయ్నం తర్వాత మేమ్ మల్లి ఇక్కడ ఒచ్చేటప్పుడు ట్రేన్కొచ్చినం ట్రేన్లే జర్నీ మంచిగైంది వాల్లు మేమ్ సిర్పిల్లకొచ్చి, సిర్పిల్లాల్లో ఆడినం కాజిపేట్లో ఒచ్చినం, కాజిపేట్లో ఆడినం అక్కడ్‌నుండి ఇక్కడ్కి సికంద్రాబాద్కొచ్చెసర్కి అరున్నర అయ్‌న్ది అక్కడ్‌నుంచి బై బస్సు సెవెన్ ఎక్కేసి రానిగంజ్ దిగి, రానిగంజ్ నుంచి మేడ్చల్కొచ్చేసినం

సెలక్ట్ జేసేటప్పుడు ఫోటీన్ మెంబర్స్‌మి గదా సార్ ఇద్దర్ స్టాన్డ్ బైయ్స్ ట్వెల్ మెంబర్స్ సార్ ప్లేయర్స్ అన్నట్టు వాల్లక్ దెబ్బల్ గిట్లతాక్తే ఎక్స్‌ట్రా ప్లేయర్స్ అనేటి అయ్‌దుగురుంటారు వాల్లనాడిస్తర్ అన్నట్టు వాల్లు మొత్తం మీద టీమంటె, ట్వెల్ మెంబర్స్ ఉంటారు ఫుల్‌టీమ్ మాక్కోచింగిచ్చేటపుడు ఒక కోచరుంటడు కోచర్ దేర్కి పోవాలె దేలి కోచింగుండాలె ఆ కోచర్ చాల టఫ్గుంటె, సుబ్బారావ్ మాస్టర్ అనుండె

అయ్న చాల టఫ్గిస్తుండె కోచింగ్ ఇక్కడ డేలి చేసేట్టి మేమంతా ఇక్కడ లోకల్ పీపిల్సే జేస్తం అందర్ గల్సి అక్కడ సెలక్షన్ పొయ్నపుడు ఇగ అక్కడ ఎవరు అట గుంజ్తె వాళ్లన్ సెలక్షన్ జేస్కుంటర్. ఇక్కడ్నుంచి నన్నొకడ్నే

(గేమ్‌లో) టైముంటది తర్టీ మినిట్సు అని పెట్కోన్ ఉండొచ్చు, పార్టీ మినిట్స్ కూడా పెట్కోచ్చు గేమ్ అర్ధాన్కి అందులో ఎవ్రు ఎక్కువ పాయింట్స్ తీస్తె వాళ్లు విన్ అవ్తరు ఇప్పుడు ఉంకో కొత్తరకమైంది బోనస్ అనేట్టి ఒకటొచ్చింది ఆ బోనసంటె ఒక బోనస్ అనే లైన్ను తొక్తే ఒక పాయిన్టిస్తరు చాల మంది బోనస్ జేయాలంటె కష్టం ఏడుగుర్‌లోపట బోనస్ జెయ్‌టం కష్టం బోనస్ గిట్ల జేస్తె తిన్-అవతలేస్తరు చాల టఫ్గుంటయ్ టీమ్లు అల్లు చాల కోచింగుండుంటరు వాళ్లు తీసి అవ్తలేసెస్తర్ నిన్ను ఇపుడు నువ్ లోపట పొయ్‌టప్పుడు రెండుంటయ్ డెడ్‌లైన్ అని డెడ్‌లైన్ అనొకటుంటది ఆడెడ్డు తర్వాత మీటర్ దూరంలో బోనసుంటది ఆడెడ్డు టచ్చేయకుండ నువొచ్చినవ్ అన్కే అవ్‌టిచ్చేస్తడు నీకు నివ్వు డెడ్డు చేస్తే నీకవ్‌టియడు ఆడెడ్డుచేశి అడ్తే నీకేమ్ గాదు నిన్ను అవ్‌టియడు మల్లి నువ్ డెడ్డు చెయ్‌కుండ అవ్‌తల్కి మల్ల మన కోట్లకొచ్చేశినవ్ అన్కే నీకవ్‌టిచ్చేస్తడు నువ్ బోనస్ చేయాలన్ గిట్ల పోతె నిన్ తీసవతలెశేస్తడు మనల్ని . ఆ టెక్నిక్ మనక్ అచానక్ మనక్ దొర్కాలె అంటే అపుడు ఆ మైన్డు అలోచించాలి గదా ఆలోచించ్‌తనే అపుడు మనం అవ్తలెల్లగొట్టి మనం రావొచ్చు లేకుంటె కష్టం అయ్తది

మేమ్ సెమిఫైనల్ పొయెవర్కు ఒక్క మాచి గూడ ఓడలే సెమీఫైనల్లో ఓడిపొయ్‌నమ్ జెరమొచ్చింది నాకు అక్కడ ఆడలేదు నేను ఆడలేదు సెమీఫైనల్సే చాల జరమొచ్చినుండె డాక్టర్ ఆడద్దన్నడు మాదాన్లె రైడర్ నేనొక్కన్నే ఉన్నుంటి, ఆ రైడింగ్ చెయ్‌డం నేర్పకమ్ మూలంగ ఉంకొకైనుండుండె ఆ ఒక్కన్ది గూడ యేమ్ న్డవ్వలే, తీసి అవ్తలేసుట్ల అయ్న గూడ అడలేకపోయిండు చాలా దెబ్బల్ తాకినయ్ అడ్కైన చాల నర్వస్ అయ్‌పోయిండు మాయొంబడి గర్ల్స్ టీమ్ గూడ ఒచ్చినుండె అల్లు తాడ్ ప్లేస్ కొట్టింర్రు వాళ్లు గూడ మంచిగ్నే ఆడిర్రు వాళ్లు ఫస్ట్ ప్లేస్ కొట్టేవాల్‌గాని మిస్ అయ్‌పొయిన్ది

## వ్యవహర్త–5

కేంద్రం : వికారాబాద్
వృత్తి : కళాశాలలో అధ్యాపకుడు
వయస్సు : 35 సం
విద్య : ఎం ఎస్సి
కులం : ఎస్ సి
లింగం : పురుషుడు

నేను ఇదే వికారాబాద్ ప్రాపర్ వాడిని రంగరెడ్డి డిస్ట్రిక్ట్ నాది ఎక్చుల్ విలేజ్ చెంచల్‌పేట్ (అది) దెగ్గరే ఉంటది వికారాబాద్కి దెగ్గెర మూడు కిలోమీటర్ల లోపట ఉంటది. మా ఫాదర్స్ చెంచల్‌పేట్ నుంచి మయ్‌గ్రేట్ అయ్ చాల్‌రోజుల్ అయ్‌న్ది ఇక్కడచ్చేసినం మా ఎడ్యుకేషన్ మొత్తం కూడా ఫస్ట్‌క్లాస్ నుంచి టూయిర్స్ వరకు కూడా బి ఎస్సి వరక్కూడా వికారాబాద్‌లోనే ఉంది హాయ్ స్కూల్ చూడండి తర్వాత ఎమ్ఎస్సి కి మాత్రం రెండు సమ్రాల్ నేను హాయ్‌ద్రాబాద్ పోయాను ఎమ్ ఎస్సి. అక్కడ ఉస్మానియాల చేశినాను నెక్స్ట్ ఎమ్ ఎస్సి చేసినంక ఎంబడే నాకిక్కడ జాబొచ్చేశింది అప్పట్నుంచి ఇక్కడే సెటిలయ్న ఈ కాలేజ్ కూడా నైన్‌టీన్ సిక్టీయైట్‌లోపట ఎస్టాబ్లిష్ అయ్‌న్ది అంటే పందొమ్దిందల అర్వైఆర్‌లోపల్నే అంటే ఇంతక్ ముందున్నట్వంటి డాక్టర్ మర్రి చెన్నారెడ్డిగారి ఆద్వర్యం లోపట కాలేజ్ స్టాట్ అయ్‌న్ది ఈ రంగారెడ్డి డిస్ట్రిక్ట్స్ బేక్వర్డ్ ఏర్య మర్రి చెన్నారెడ్డి తర్వాత ఇంక కొంతమంది లీడర్సు, ఇంక అంతక్ముందున్న బోర్డ్ జెడ్పీ చేర్మన్సు, ఇంక ఎంతోమంది లోకల్ లీడర్సు వాళ్లందరితోను కల్సి ఈ బేక్వర్డ్ యేర్యా లోపట ఒక కాలేజి కంపల్‌సరి ఉండాలె, కాలేజి ఉంటేనే ఇక్కడ ఉండేట్వంటి విద్యార్థులు లేదా మిగతా వాండ్లకు ఎజుకేషన్ చాలా అభివృద్ది పొందుతుంది ఉండటం మంచిదనే ఉద్దేశంతోటి వాల్లు ఇనిసిషన్ (initiation) తీస్కొని అర్వయొన్మిద్లోపట మొట్టమొదట వాల్లు కాలేజ్ స్టాట్ చేశిన్రు అంటే హెచ్ ఎస్ సి నాది ఎప్పుడయ్‌తే కంప్లీట్ అయ్‌పోయిందో ఇమ్మిడేట్‌గ నెక్ట్సీర్ కాలేజ్ రావడము నాది లక్కీగ పరిగనించింది ఒక వేళ కాలేజి లేకపోయ్‌నట్లయ్‌తె నాస్తితి అంతంత మాత్రమే ఉండేది జెన్‌రల్‌గా ఒక్కడ కాలేజి రావడం వల్లనే ఈ

కాలేజ్‌లో చదవడమూ, ఇదే కాలేజ్‌లోపట కంటిన్యుయస్ బి ఎస్‌సి వరకు చేయటం అనేద్‌కూడా జరిగింది

ఎన్నో రకాల విద్యార్థులు కూడా కాలేజ్‌కి ఒస్తుంటరు కొంతమంది ఒట్టి కాలేజ్‌కొచ్చి జెస్ట్ దాదాగిరి మాదిరి చేద్దామని చేస్తుంటరు కొంతమంది మాత్రం చదవటాన్కి ఒస్తున్నరు సిన్‌సీర్గ (sincerely) చదవటాన్కి అంటె ఇంతవర్కు కాలేజి ఎస్టాబ్లిష్ అయ్‌నప్పట్నుంచి కూడా ఎంతోమంది పోస్ట్‌గ్రాడ్యుయేషన్ గురించి మా కాలేజి స్టూడెంట్సు తర్వాత కొంతమంది డాక్టర్లు కూడా, కొంతమంది మిగతా ప్రొఫెష్నల్ (Professional) కోర్సెస్ లోపట కూడా పొయ్‌నారు అంటే ఒచ్చినటువంటి స్టూడెంట్స్ లోపట జెన్‌రల్‌గా బి ఎస్‌సి లోపట మేం చూస్కుంటె కూడా ఫస్టీర్లో ఒక వేల ఫార్టీ స్టూడెంట్స్ ఏక్చల్ (actual) సీట్స్ ఫార్టీ ఫయ్ ఉంటుంది ఒకొక్ సెక్షన్ లోపట ఒక ఇంగ్లీష్ మీడియెం ఫస్టీర్ ఒక ఫార్టీఫై ఉంటయ్ సెకండ్ ఈ తెలుగ్ మీడియెం ఒక ఫార్టీఫై ఉంటయ్ ఈ ఫార్టీఫై లోపట ఫైన్‌లీర్లో ఒచ్చేటప్పటికి పదిహేను, పజ్జెన్మిది మంది ఉంటరు అంటే వీల్లందరు మజ్జెలో డిస్‌కన్టిన్యూ చేయ్‌టము తర్వాత జాబొస్తే వెల్పోవ్డము అటువంటివి జరుగుతున్నాయి ఈ పదిహేను మంది స్టూడెంట్సును మనము ఫస్ట్ నుంచి కూడా సిన్సీర్గ చదువ్‌తున్నవాళ్ళే అనుకోవచ్చు ఎందువల్నంటే వాల్లు కెష్టపడ్డం వల్లనే వాల్లు ఫస్టీర్ నుంచి ఫైన్‌లీర్ వరకు ఒచ్చిను క్లాస్రూం లోపట కూడా స్టూడెంట్సు ఎన్నో విధాలగ బిహేవ్ చేస్తుంటరు కొంతమంది లెక్చర్సు సరింగ వింటుంటరు కొంతమంది వినరు సైన్స్ శిఫ్ట్ మార్నింగ్ య్టైట్ / అయ్టి నుండి వన్-టెన్ వరకు ఉంటది ఈ శిఫ్ట్ లోపట సాధ్యమైనంత వరకు ఎప్పుడూ కూడా ప్రాబ్లమ్స్ రావు లెక్చరర్స్ కూడా చాలా పర్ఫెక్ట్‌గానే ఉన్నారు చాలా మంచిగానే టీచేస్తున్నరు

స్టూడెంట్స్‌వాల్ల భాషకూడ వేరవేరెగ ఉంటున్నవి ఒక్కోరు ఒకోవిధంగా మాట్లాడుతుంటరు క్లాస్‌మేట్స్‌తో కూడా అవన్ని మేమ్ పట్టించుకోటం లేదు వాల్ల ఎడ్యుకేషన్ పాయ్‌న్టాఫ్ వ్యూలో ఏమన్న మిస్టేక్స్ చేసి ఉంటే వాల్లను పైకి తీస్కరావటాన్కే ప్రయత్నం చేస్తున్నం ఈ కాలేజి స్టాట్ అయ్‌నప్పటి నుంచి కోయెజ్యుకేషన్ ఉంది

## వ్యవహర్త–6

| | | | |
|---|---|---|---|
| కేంద్రం | తాండూర్ | విద్య | ఇంటర్ |
| వృత్తి | విద్యార్థి | కులం | ఎస్ సి |
| వయస్సు | 17 సం | లింగం | పురుషుడు |

అక్కడ ఆడుతూ పాడుతూ ఉండేదాన్ని ఇంక చదువుకోవాలె అనే ఆషతోనే ఉన్నాను నాకు అంత నాలెజ్జి లేదు దొర్కకుంటె (*i e* జాబ్) పెల్లి చేస్కోవాల్సిందే నాకు టైపిస్ట్ జాబ్ చేయాలని ఆషతోనే ఉన్నాను టైప్ నేరుస్తున్న నాకు కాలేజికెల్లి డబ్బులొస్తే మీదిమీది కర్సులన్నీ మేం చూస్కుంటం పాడాలంటె గిట్ల చాలా ఇష్టము మంచిగ సదువ్కోవాలె ఎవరంతట వాళ్లే ఉంటరు వాల్లు వాళ్లే ఆడ్కుంటరు ఏమన్న అవ్స్రత కోసం ఎవరన్న బాయ్స్తోనైన (boys తోనైనా) మాట్లాడ్తే బనాయించడం మేము బయపడకుంట ఉంటము మా పేరు అడ బోర్డుపైన రాసేవాల్లు రాసింన్డు నువ్వైన నమ్మగల్గుతవ్ దైర్నంగానే ఉండాలె నాకు ఉజ్జోగం దొర్కగానే మాయమ్మను నా యెన్కాలనే తీస్కపోత

# 6. మాండలిక పద(బంధ)కోశం

| | | |
|---|---|---|
| -అంక | = | తరవాత |
| అంబలి | = | (గంజి) |
| అగ్గువ | = | చవక |
| అచానక | = | అనుకోకుండా, అకస్మాత్‌గా |
| అడ్డంపాక | = | నేతలో అడ్డంగా వేసే పోగు |
| అడ్డ ఏయడం | = | ప్రదర్శనకోసం విడిది / బసచేయడం |
| అడ్డెడు | = | ఒక కొలత |
| అన్నట్లు | = | అన్నమాట |
| అన్నతమ్ములు | = | అన్నలూ తమ్ములు |
| అన్మాట | = | అన్నమాట (వాక్యాంతంలో వచ్చేది) |
| అప్పుడు కాలం | = | ఆ రోజుల్లో |
| అమ్మనాన్నవేల్లు | = | తల్లితండ్రులు |
| అలగేవు | = | విడిపోవు |
| అవ్‌సత్ర | = | అవసరం |
| అవేట్ని | = | వాటిని |
| అసుమంటి | = | అటువంటి |
| అటగుంజడం | = | ఆటలాగించడం |
| అటాన | = | ఎనిమిది అణాలు |
| ఆడిబిల్లలు | = | ఆడపిల్లలు |
| ఆడెటోల్లు | = | నటించేవాళ్లు |
| ఆపిసర్లు | = | ఆఫీసర్లు |
| ఆయన | = | అతను గౌరవార్థంలో |
| ఆరం | = | వారం |
| -ఆలె | = | నిశ్చయార్థకం (ప్రత్యయం) |

అసామి = మోతుబరి, యజమాని
ఇంగ్లం , ఇంగలం = నిప్పు
ఇచ్కం = ఇవ్వడం
ఇవిట్ని = వీటిని
ఈడ = ఇక్కడ
ఉంకో = ఇంకొక
ఉత్తిగ ఉండు = ఊరికే ఉండు
[illegible] = పొద్దున
ఉన్ని = ఊలు
ఉన్నిదుబ్బోల్లు = కురమ / గొంగళ్ళు నేసేవారు
ఉన్నోల్లు = డబ్బున్నవాళ్ళు
ఉరుకులాడు = పాకులాడు
ఉర్కు = పరిగెత్తు
ఉర్కొచ్చు = పరిగెత్తివచ్చు
ఉషార్ ఉన్నోల్లు = తెలివిగలవారు
ఊకుండబెట్టు = ఊర్కోబెట్టు
ఎంబడే = వెంటనే
ఎగిరిపిచ్చు = ఆడించు
ఎడ్డికాలం = చాలరోజులు
ఎత్కపోవు = తీసుకొనిపోవు
ఎత్కోని పోవు = తీసికొనిపోవు
ఎరుగు = తెలియు
ఎల్లగొట్టు = వెళ్లగొట్టు
ఏంవోయ్ ? = సంబోధన పదం
ఏకు = దూది, ఉన్ని, నుంచి దారం చేయడం
ఏషం కట్టిన మన్షి = వీధి భాగోతాల్లో ఏదైనా ఒక పాత్రను పోషించే వ్యక్తి
ఏషం కట్టు = పాత్ర ధరించు

| | | |
|---|---|---|
| ఒ్రలు / ఒర్లు | = | అరుచు |
| ఒతాన | = | ఒకచోట, ఒక దగ్గర |
| ఓలి | = | కన్యాశుల్కం |
| కండ్లు | = | కళ్లు |
| కట్టడి | = | అదుపు |
| కట్నంగిట్నం | = | వివాహ సమయంలో వరుడికిచ్చే డబ్బు ఇతర కానుకలు మొదలైనవి |
| కవిస్కత్తె | = | కాగిచిప్ప |
| కయ్యం | = | పోట్లాట |
| కర్చు | = | వ్యయం |
| కాడ | = | వద్ద |
| కాపోల్లు | = | కాపువాళ్లు |
| కుమ్మరాయన | = | కుమ్మరి |
| కులకట్నం | = | పెళ్లికట్నం |
| కూర్సుండబెట్టు | = | కూర్చోబెట్టు |
| కూలినాలి | = | జీతం మొదలైనవి |
| -కెల్లి | = | నుంచి |
| కైకిల్ | = | కూలికిపని |
| కొంచపోవు | = | తీసుకొని పోవు |
| కొట్లాటలు | = | దెబ్బలాటలు |
| కొనదంక | = | చివరి వరకు |
| కొన్కపోవు | = | కొనుక్కొని వెళ్ళు |
| -కొరకు | = | కోసం |
| కొలువు | = | ఉద్యోగం |
| కోశిశ్ | = | ప్రయత్నం , |
| ఖర్చైచ్చు | = | ఎక్కువ వ్యయం కావడం |
| ఖాలి / కాలి | | ఉత్తగ |
| గండాలి / గాండాలి | = | గండదీపం |

| | | |
|---|---|---|
| గట్ల | = | అట్ల |
| గడ్‌బడ్ | = | గొడవ |
| గల్లగురువు | = | డబ్బు గడించు |
| గాసునూనె - | = | కిరసనాయిల్ |
| గిట్ట | = | కనుక |
| గిట్టు | = | లభ్యమవు |
| గిట్ల | = | ఇట్ల |
| గిరాకులు | = | కొనుగోలుదారులు |
| గుంజలు | = | స్తంభాలు |
| గుత్త | = | కాంట్రాక్ట్ |
| గురిగి | = | చిన్న మట్టి పాత్ర |
| గ్రాసం | = | ఆహార వస్తువులు |
| చింతలబజన | = | చిర్తలు పట్టుకొని చేసే భజన |
| చెప్పుకొచ్చుకొను | = | పండగలు మొదలైనవాటికి చుట్టాలను, సన్నిహితులను రమ్మని పిలిచివచ్చు |
| చేతిమీదికెల్లి | = | సొంతంగా , |
| జమాన | = | కాలపరిస్థితులు |
| జెప్పజాలటం | = | చెప్పలేకపోవటం |
| జిమ్మేదారి | = | బాధ్యత |
| జెల్పిచ్చు | = | పూనకంతో ఊగడం |
| జీవ్‌రాశి | = | జీవరాశులు |
| తయిదె | = | తమిదలు, రాగులు |
| తాగుడు | = | కల్లు మొదలైనవి తాగడం |
| తానం | = | స్నానం |
| -తాన | = | -దగ్గర / -వద్ద (వ్యాక) |
| తాయతలు | = | తాయిత్తులు |
| తెల్లార్రోజు | = | మర్నాడు |
| తొట్లెలు/తొట్లెండ్లు | = | ఉయ్యాలలు |

| | | |
|---|---|---|
| -తోటి/-తోని | = | -తో |
| తోడెం | = | కొంచెం |
| తోలిచ్చు (వ్యక్తికి సంబంధించి) | = | పంపించు, సాగనంపు |
| తోల్కొచ్చు (వ్యక్తిని) | = | తీసుకొనివచ్చు |
| దాని దిక్కొక్కెళ్లి | = | అందుగురించి |
| దాన్యాలు | = | వరి, రాగి, సజ్జ మొదలైన పంటలు |
| దాపెట్టు | = | దాచిపెట్టు |
| దాదాగిరి | = | దౌర్జన్యం, రౌడీయిజం |
| దిక్కు | = | ప్రాంతం, వైపు |
| దినం | = | రోజు |
| దీపాంతోలు | = | దీపాంత్రాలు |
| దీపెం | = | దీపం |
| దునియ | = | ప్రపంచం |
| దెబ్బలు తాకడం | = | దెబ్బలు తగలడం |
| దేవతను కొలుచు | = | పూజించు |
| దొబ్బుగ | = | లావుగ |
| నడుమ | = | మధ్య |
| నడ్మేడు | = | మధ్యవర్తి (వ్యాపారంలో) |
| నల్ల | = | (నీళ్ళొచ్చే పైపు / పంపు |
| నాటి పొద్దునుంచి | = | ఆరోజు నుంచి |
| నాత్రి | = | రాత్రి |
| నాయెనకాల | = | నా వెంట/నా తోటి |
| నిద్ర తీసుకొను | = | నిద్రపోవు |
| నునుపు చేయు | | నున్నగాచేయు |
| నూర్గ్రాటాయి | = | నూరేరాయి |
| నెత్తి | = | తల |
| నెలలెక్క | = | నెలవారీగ |
| నేర్పుకం | = | నేర్పడం |

| | | |
|---|---|---|
| నేర్పెటోల్లు | = | నేర్పించే వాళ్ళు |
| పండుకొను | = | పడుకొను |
| పంతులు | = | టీచరు |
| పందిలి | = | పందిరి |
| పట్నం | = | సిటి |
| పర్దా | = | తెర |
| పాతడం | = | నాటడం |
| పాయింట్స్‌తీయు | = | ఆటలో పాయింట్స్ పొందడం |
| పాలు | = | వాటాలు, భాగాలు |
| పావుల్ దక్కువ | = | ముప్పావుల. రూపాయలో $3/4$ వ వంతు |
| పిల్లగాడు | = | పిల్లవాడు |
| పిల్లగాడోలు | = | మగపెళ్ళివారు |
| పిల్లల్ అవు | = | పిల్లలుపుట్టు |
| పిల్లోడు/పిల్లగాడు | = | పిల్లవాడు |
| పీనుగు | = | శవం |
| పూర(గ) | = | మొత్తం |
| పూలుపండ్లు | = | నిశ్చితార్థం |
| పెండ్లి | = | పెళ్ళి |
| పెండ్లిపిల్ల | = | పెళ్లికూతురు |
| పెండ్లిపిల్లగాడు | = | పెళ్లికొడుకు |
| పెద్దమన్షి | = | వయస్సు ముదిరినవాడు |
| పేరు రాయిపించు | = | పేరు నమోదు చేయు |
| పైసపుట్టడం | = | (డబ్బుగడించడం |
| పైసలు | = | డబ్బులు |
| పోగు | = | దారం, ఉన్ని పోగు |
| పోరలు | = | పిల్లలు |
| పోశమ్మ | = | ఒక దేవత |
| బట్టలు (పట్టించు) | = | బట్టలు కుట్టించు |

| | | |
|---|---|---|
| బనాయించడం | = | హేళనచేస్తూ ఏడిపించడం |
| బావి , | = | నుయ్యి |
| బాసాన్లు | = | వంటసామాగ్రి |
| బిడ్డ | = | కూతురు |
| బిత్తర్యంపోయు | = | సాధ్రపాయ్యడం |
| బువ్వ | = | కూడు, అన్నం |
| బేడ | = | రెండణాలు, రూపాయలో $1/8$ వ వంతు |
| బొక్కలు | = | ఎముకలు |
| బొయ్‌నైన 9 | = | బోయ అతను |
| బోనాలు దీయు | = | గ్రామదేవతలకు సేవతీయు |
| మంచిగా | = | బాగా |
| మక్క | = | మొక్కజొన్న |
| మజ్జైరాత్రి | = | అర్ధరాత్రి |
| మల్లరోజు | = | మర్నాడు |
| మా బార్య | = | నా భార్య (చెప్పేటప్పుడు) |
| మావోల్లు | = | మా కుటుంబసభ్యులు (చెప్పేటప్పుడు) |
| మీది మీది ఖర్చులు | = | పై ఖర్చులు |
| ముందల | = | ముందర |
| మొక్కివియ్యి | = | మొక్కించు |
| మొగుడుపెల్లాం | = | భార్యా భర్తలు |
| మొగెన | = | మగ మనిషి |
| మొగోల్లు | = | మగవాళ్ళు |
| యారాండ్లు | = | తోడికోడళ్ళు |
| రీతులు | = | విధానాలు |
| రెక్కలాడించు | = | పనిచేసుకొను |
| రెక్కలు | = | చేతులు |
| లక్కపిడ్సలు | = | లక్కపిడ్తలు |

| | | |
|---|---|---|
| లగ్గం | = | పెళ్ళి |
| లావు | = | బాగా |
| లీల్లు | = | నీళ్ళు |
| -లెక్క | = | లాగా |
| లేకుంటై | = | ఉండవు |
| లేకుండు | = | లేకపోవు, ఉండకపోవు |
| లోపట్కి | = | లోపలకి |
| లోపల చేయు | – | మోసంచేయు |
| వాల్లకాలం | = | వాళ్ల వంతు, దఫా (ఆటలోవాళ్ల వంతు) వచ్చినప్పుడు |
| ఎజిలిచ్చి | = | ఈలవేసి |
| వెంకటేస్పర | = | వెంకటేశ్వర |
| వెడలు/ఎడలు | = | నైవేద్యం |
| వెంజరోల్లు | = | వంజర జాతి వాళ్ళు |
| వెడ్లు | = | వడ్లు |
| వెరకర్సు | = | వరఖర్చు |
| వెరిబువ్వ | = | వరి అన్నం |
| శాకపెట్టు | = | దేవతలను తృప్తి పరచడానికి / శాంతి పరచడానికి మంచినీళ్లుగానీ కల్లుగానీ ముందు/పార(బో)యడం |
| శాకపోయు | = | చూ శాకపెట్టు |
| శాపమిచ్చు | = | శపించు |
| శెందూరం | = | చెందూరం |
| శెక్కలు (< చెక్కలు) | = | చిడతలు |
| శెత్రపాశి | = | బంట్రోతు అంటెండరు |
| శేర్వాన్లుగిర్వాన్లు | = | గొంగళ్లు మొదలైనవి అమ్మే సంత |
| షడ్డకుడు | = | తోటి అల్లుడు |
| సడక్ | = | రోడ్డు |

| | | |
|---|---|---|
| సదువులో సింగారం | = | విద్యకు అలంకారంగా |
| సమ్మందాలు | = | పరిచయాలు |
| సాయిత్తం | = | సాహిత్యం |
| సార్వీసు (సర్వీసు) | = | ఉద్యోగం |
| సాలోల్లు | = | (సాలెవాళ్లు సాలెజాతివారు) |
| సిరియల్ | = | సీరియల్ |
| -సుంది | = | నుంచి |
| సోకు | = | అలంకరణ సంబరం సరదా |
| సోపతి | = | (స్త్రీతోడుస్త్రీ) స్నేహం |

# సంప్రదింపు గ్రంథాలు


1 కృష్ణారావు వై వి 1976 ఆంధ్రప్రదేశ్ దర్శిని విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ 1996 హైదరాబాదు

2 ఖాదర్ మోహిద్దీన్ ఎస్ 1980 దఖని ఉర్దూ అన్నమలై యూనివర్సిటీ

3 డా స్వరాజ్యలక్ష్మి వి 1984 ఇన్‌ఫ్లుయెన్స్ ఆఫ్ ఉర్దూ ఆన్ తెలుగు హైదరాబాద్

4 డా రాధాకృష్ణ, బి 1971 తెలుగు మాండలికాలు - కరీంనగర్ జిల్లా తెలుగు అకాడమి హైదరాబాదు

5 డా రాధాకృష్ణ బి 1972 తెలుగు మాండలికాలు - కడప జిల్లా తెలుగు అకాడమి హైదరాబాదు

6 డా రాధాకృష్ణ, బి 1972, తెలుగు మాండలికాలు - గుంటూరుజిల్లా తెలుగు అకాడమి హైదరాబాదు

7 డా రాధాకృష్ణ, బి 1972 తెలుగు మాండలికాలు - విశాఖపట్టణం జిల్లా తెలుగు అకాడమి హైదరాబాదు

8 డా రాధాకృష్ణ, బి 1977 తెలుగు మాండలికాలు - వరంగల్ జిల్లా తెలుగు అకాడమి హైదరాబాదు

9 డా రాధాకృష్ణ, బి 1981 తెలుగు మాండలికాలు - ఆదిలాబాద్ జిల్లా తెలుగు అకాడమి, హైదరాబాదు

10 డా రాధాకృష్ణ, బి 1983 తెలుగు మాండలికాలు - చిత్తూరు జిల్లా తెలుగు అకాడమి హైదరాబాదు

11 డా రాధాకృష్ణ, బి 1984 తెలుగు మాండలికాలు - అనంతపురం జిల్లా తెలుగు అకాడమి హైదరాబాదు

12 డా రాధాకృష్ణ, బి, 1984 తెలుగు మాండలికాలు - కర్నూలు జిల్లా, తెలుగు అకాడమి, హైదరాబాదు

13 డా రాధాకృష్ణ, బి 1984 తెలుగు మాండలికాలు - శ్రీకాకుళం జిల్లా తెలుగు అకాడమి హైదరాబాదు

14 డా రాధాకృష్ణ, బి 1985 తెలుగు మాండలికాలు - నిజామాబాద్ జిల్లా తెలుగు అకాడమి హైదరాబాదు

15 డా రాధాకృష్ణ, బి, 1977 తెలుగు మాండలికాలు - ఖమ్మం జిల్లా తెలుగు అకాడమి, హైదరాబాదు.



A C No. 90469